






# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 11, జూన్, 2025


- యాప్‌ను బహిష్కరించిన కార్యదర్శులు
- రెండు వారాలుగా అటెండెన్స్ వేయని తీరు
- ఉదయం హాజరుపై తీవ్ర వ్యతిరేకత
- షోకాజ్ నోటీసులు ఇచ్చేయోచనలో ఉన్నతాధికారులు
- సామూహిక సెలవులు పెట్టేయోచ నలో కార్యదర్శులు

# కార్యదర్శులకు భారంగా డిఎస్ఆర్ యాప్..!

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీలో పారదర్శకత పాలను పెంపొందించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రకరకాల యాప్ లు,పోర్టర్లులు తీసుకొస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల తెచ్చిన డైలీ శానిటేషన్ రిపోర్ట్(డీఎస్ఆర్) యాప్ పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వానికి మధ్య వివాదాన్ని సృష్టించింది. పంచాయతీల్లో మెరుగైన పాలన కోసం తెచ్చిన కొత్త విధానం డీఆర్ఎస్ యాప్ లో ప్రతిరోజు ఉదయం 7గంటల నుంచి 8 గంటలలోపే అటెండెన్స్ వేయాలి. దీంతోపాటు గ్రామపంచాయతీలో జరిగే శానిటేషన్ ఇతర పనులకు సంబంధించిన ప్రక్రియ ఫొటోలు అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే అనేక ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన ప్రక్రియ ఫొటోలు అప్లోడ్. ఒత్తిడికి గురవుతున్న కార్యదర్శులకు కొత్తగా వచ్చిన డీఎస్ఆర్ యాప్ మరింత ఇబ్బందికరంగా మారడంతో దాన్ని వ్యతిరేకిస్తూ రెండు వారాలుగా యాప్ ద్వారా అటెండెన్స్ వేయడం లేదు.

2వ పేజీలో...



# ప్రశ్నించే కమ్యూనిస్టులపై కక్షకట్టిన 'మోడిషా'

- 'ఆపరేషన్ కగార్' నియంత పాలనకు పరాకాష్ట
- పేదవర్గాల ఎర్ర జెండానే భరోసా
- స్థానిక ఎన్నికల్లో కమ్యూనిస్టు సత్తా చాటుదాం
- గ్రామీణాభివృద్ధిపై ప్రేత్యేక దృష్టి సారించాం
- ప్రజాసమస్యలపై కమ్యూనిస్టు కార్యకర్తలు స్పందించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- ఉత్సాహంగా పాల్వంచ మండల సిపిఐ మహాసభ
- కోర్టు సమయాన్ని వృధా చేసిన పరిపక్వత లేని అనర్హత పిటీషన్
- ప్రజాతీర్పుకు సరైన న్యాయం లభించింది

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రశ్నించే కమ్యూనిస్టులపై నరేంద్ర మోదీ, అమిత్ షా కక్ష కట్టి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు విమర్శించారు. మంగళవారం మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామంలో సిపిఐ పాల్వంచ మండల 19వ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని తొలుత అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి, మహాసభ ప్రారంభ సూచీగా అరుణ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పలువురు మావోయిస్టుల ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

2లో



## అనుమతి లేకుండా విక్రయిస్తున్న మిరప విత్తన పాకెట్‌లు స్వాధీనం

- ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- 115 విత్తన పాకెట్ లు,క్రెటా కారు,రూ 13 వేలు స్వాధీనం
- అనుమతులు లేకుండా విత్తనాలు విక్రాయించడం నేరం: డిఎస్పి అబ్దుల్ రెహమాన్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలోని అనంతారం గ్రామంలో సోమవారం ప్రభుత్వ అనుమతులు (లైసెన్స్) లేకుండా విక్రయిస్తున్న మిరప విత్తనాలను జూలూరు పాడు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో రైతులకు మిరప విత్తనాలు విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రహమాన్ జూలూరుపాడు పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అక్రమంగా మిరప విత్తనాలు విక్రయిస్తున్న వ్యక్తుల వివరాలను వెల్లడించారు.

2లో



## మహిళా సమాఖ్యపై పెట్టిన నమ్మకం నిలబెట్టాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- జిల్లా వ్యాప్తంగా మహిళల ద్వారా ఇసుక పాయింట్ నిర్వహణకు ప్రణాళిక

చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఏర్పాటు చేసిన ఇసుక పాయింట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో/చింతకాని, సూర్య మేజర్ న్యూస్ జూన్ -10 :** మహిళా సమాఖ్యపై పెట్టిన నమ్మకం నిలబెట్టాలని, పారదర్శకంగా ఇసుక రవాణా జరగాలని, ఎటువంటి అక్రమాలు జరగడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఏర్పాటు చేసిన ఇసుక పాయింట్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

2లో

## ఈ నెల 12న పాఠశాలు పునః ప్రారంభం

- పండగవాతావరణంలో బడులు ప్రారంభించాలి...
- అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ విద్యా చందన.

3లో



# అనుమతి లేకుండా విక్రయిస్తున్న మిరప విత్తన పాకెట్‌లు స్వాధీనం

మొదటి పేజీ తరువాయి



డిఎస్పి వివరాలను తెలుపుతూ ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన నున్న మహేష్,ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండలం జన్నారం గ్రామానికి చెందిన పల్లపు తిరుపతిరావు అనే వ్యక్తులు గత కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు లోని జనతా సీడ్స్ షాపు వద్ద నుంచి ప్రజ్వల్ సీడ్స్ కంపెనీ,కావ్య సీడ్స్ మిర్చి విత్తనాలను తక్కువ రేటుకు కొనుగోలు చేసి ప్రభుత్వ అనుమతులు లేకుండా గ్రామాల్లో రైతులకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. తమ కంపెనీ మిరప విత్తనాలు వాడితే ఎక్కువ దిగుబడి పొందవచ్చని ప్రజలను నమ్మబలికించి ఎక్కువ ధరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నామని నేరాన్ని అంగీకరించారని తెలిపారు.వారి వద్ద నుంచి ప్రజ్వల్ కంపెనీకి చెందిన కావ్య సీడ్స్115 మిర్చి విత్తన పాకెట్ లు,క్రెటా కారు,రూ 13వేలు,రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.స్వాధీనం చేసుకున్న మిరప విత్తనాల విలువ రూ 1ఒక లక్ష 9వేల 250 లు విలువ ఉంటుందన్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తులను కోర్టులో రిమాండ్ చేస్తున్నట్లు డీఎస్పీ చెప్పారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా గ్రామాల్లో పత్తి మిరప విత్తనాలను విక్రయించడం చట్టరీత్యా నేరమని, వారిపై సీడ్ యాక్ట్,ఫెర్టిలైజర్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని డిఎస్పి అబ్దుల్ రెహమాన్ హెచ్చరించారు. రైతులు లైసెన్సు కలిగిన విత్తన దుకాణాల్లో పత్తి మిరప విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తన కొనుగోలు చేసే సమయంలో రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో రెవిన్యూ,వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు రైతు నేస్తం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. జిల్లా స్థాయిలో రెండు టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేశామని,ఏ సమయంలోనైనా గ్రామాల్లో టీం అధికారులు పర్యటించి ప్రతి దుకాణాలను పరిశీలించి లైసెన్స్ లేని షాపులను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణలోకి అనుమతులు లేకుండా విత్తనాలను సరఫరా చేసేవారి వివరాలను గ్రామంలోని రైతులు, యువత పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.మోసపూరిత ప్రకటనలు, హామీల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పీ అబ్దుల్ రహమాన్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి,ఎస్సై బాదావత్ రవి, మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్యపై పెట్టిన నమ్మకం నిలబెట్టాలి

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా సంఘాలపై ఉన్న నమ్మకంతో సింధు గ్రామ సమాఖ్య ద్వారా ఇసుక పాయింట్ ఏర్పాటు చేసామని, ఇక్కడ ఎటువంటి అవకతవకలు అక్రమాలు జరగడానికి వీలు లేదని అన్నారు. కూపన్ ఆధారంగా మాత్రమే ఇసుక పాయింట్ నుంచి ఇసుక తరలింపు జరగాలని అన్నారు. ప్రతి రోజు ఎన్ని ట్రిప్పులు ఇసుక పోతుంది, ఎవరైనా ఒత్తిడికి గురి చేస్తున్నారా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక కూపన్ లను, చెరువు వద్ద లోడ్ అవుతున్న ట్రాక్టర్ వద్ద ఉన్న కూపన్ ను కలెక్టర్ పరిశీలించారు. లోడింగ్ కు ఎంత డబ్బు ఖర్చు అవుతున్నది అడిగి తెలుసుకున్నారు. జేసిబి లను అనుమతించడానికి వీలు లేదని అన్నారు. ఇసుక పాయింటు వద్ద 10 రోజుల్లో చెక్ పోస్ట్ వంటిది మహిళలు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఇసుక పాయింట్ వద్ద త్రాగుబోతుల సమస్య ఎక్కడ వచ్చినా వెంటనే తహసిల్దార్, పోలీసుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇసుక పాయింట్ నిర్వహణ బాధ్యతలను మహిళా సమాఖ్య లకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్ వంటి వినూత్న వ్యాపార యూనిట్లు మహిళా సంఘాల ద్వారా జిల్లాలో మరిన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. చిన్న మండవ గ్రామంలో జరుగుతున్న ప్రయత్నం నివేదిక వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా కూడా మహిళా సంఘాల ద్వారా ఇసుక పాయింట్ నిర్వహణ అవకాశాలు పరిశీలించాలని కోరుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దారు కె. అనంతరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్ రావు, ఏపిఎం శ్రీనివాస్ రావు, సింధు గ్రామ సమాఖ్య సభ్యులు బేబీ రాణి, లక్ష్మీ, ఇందిరా, భాగ్యలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శులకు భారంగా డిఎస్ఆర్ యాప్!

మొదటి పేజీ తరువాయి

యాపును రద్దు చేయాలని కార్యదర్శులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో 589 గ్రామపంచాయతీలు ఉండగా572మంది కార్యదర్శులు పని చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న కార్యదర్శుల ఆందోళనలో భాగంగా జిల్లా కార్యదర్శులు కూడా అదేబాటలో కొనసాగుతున్నారు. అటెండెన్స్ వేయకుండా వ్యతిరేకతను తెలుపుతున్నారు. యాప్లో అటెండెన్స్తోపాటు ఇతర వివరాలు ఫొటోలు కూడా అప్లోడ్ చేయవద్దని తీర్మానించారు. గ్రామ కార్యదర్శి యాప్ ద్వారా హాజరు నమోదు కాకుంటే సీఎల్ పరిగణించాలని పంచాయతీరాజ్ డైరెక్టర్ ఆదేశాలు కూడా ఇచ్చారు దీంతో పాటు షోకాజ్ నోటీసులు కూడా ఇవ్వాలని భావిస్తున్నారు. ఇదే కొనసాగితే కార్యదర్శులు మూకుమ్మడిగా సెలవుల్లోకి వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. గ్రామపంచాయతీలో పారదర్శకత పెంచే దిశగా తెచ్చిన డైలీ శానిటేషన్ రిపోర్ట్ యాప్లో ఉదయం 7 గంటల నుంచి 8 గంటల మధ్య కార్యదర్శి పంచాయతీ కార్యాలయానికి వెళ్లి అక్కడ నుంచి ప్లేస్ రికనైజేషన్, లైవ్ లొకేషన్ ద్వారా హాజరు నమోదు చేసుకోవాలి. తరువాత పంచాయతీ కార్యాలయం లోపల బయట ఫొటోలు తీసి అప్లోడ్ చేయాలి. ఎనిమిది గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా హాజరుపడదు. గ్రామంలోని పారిశుధ్యం తాగునీటి సరఫరా, పరిసరాల పరిశుభ్రత, స్కూళ్లలో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి వాటి ఫొటోలను అప్లోడ్ చేయాలి. ఇంటింటికి వెళ్లి తీసుకువచ్చే తడి, పొడి చెత్త వేరు చేయించి వాటిని తూకం వేయించాలి. ఈ సమాచారాన్ని కూడా యాప్లో పొందు పరచాలి. పల్లె ప్రగతి పనులతో పాటు బర్త్, డెత్. మంచినీరు. విద్యుత్తు గృహ నిర్మాణం. పాఠశాలలో మౌలిక సదుపాయాలకల్పన తదితర అంశాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

## కుంటూ పడుతున్న పంచాయతీల పాలన....

జిల్లాలోని 589 గ్రామపంచాయతీలో పాలకవర్గాలు లేక పంచాయతీ కార్యదర్శుల ద్వారానే నిర్వహణ కొనసాగుతుంది. పంచాయతీలలో నిధులు సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్న గ్రామాల్లో కొంతమే రైన పనులు చేయిస్తున్నారు. గ్రామాల్లో నిధుల ఇబ్బందితో కనీసం పెట్రోల్ బంక్ లో డీజిల్ కూడా పంచాయతీ ట్రాక్టర్లలో పోయించలేని పరిస్థితి ఆవేదన చెందుతున్నారు. గ్రామ పంచాయతీలలో సిబ్బంది కొరత కారణంగా తీవ్ర పనిభారాన్ని అనుభవిస్తున్నారు డి ఎస్ ఆర్ ద్వారా పనులు కావాలంటే సి బ్బందిని పెంచాలని కోరుతున్నారు. తమకు వచ్చే నెల జీతాలు గ్రామాల అభివృద్ధికే ఖర్చు చేస్తుండటంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వెల్లడించారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే సామూహిక సెలవులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్టు పలువురు సెక్రెటరీ లు పేర్కొన్నారు

# ప్రశ్నించే కమ్యూనిస్టులపై కక్షకట్టిన 'మోడిషా'

మొదటి పేజీ తరువాయి



ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలన్నారు. ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా శత్రుదేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం విచారకరమని తెలిపారు. స్థానిక ప్రజల హక్కులు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా ఎన్కౌంటర్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యగా చూడాలని అన్నారు. 2026 మార్చి 31 వరకు నక్సలైట్లను అంతముందిస్తామని లక్ష్యంగా పెట్టుకునిమరి ఎన్ కౌంటర్లు చేస్తుండడం, మరోపక్క తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటిస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం ద్వారా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఎన్ కౌంటర్లకు పాల్పడుతున్న విషయం స్పష్టమవుతుందన్నారు. ఇది ప్రజాస్వామిక హక్కులకు విఘాతం కలిగించే అంశమని, వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొని సుప్రీంకోర్టు న్యాయ విచారణ చేపట్టవలసిన అవసరం ఉందని కోరారు. పేద ప్రజలకు ఎర్ర జెండానే భరోసా అని, పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. తనను ఎమ్మెల్యే గా గెలిపించిన ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తలిపారు. అంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ దోపిడీ, అణచివేతకు గురవుతూ దుర్భరజీవితం గడుపుతున్న ఏజెన్సీ పల్లె ప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నాంది పలికి ఆధునికతవైపు నడిపించింది ఎర్ర జెండానేనని, అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని, అన్యాయం, దోపిడీ, అణచివేతలున్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పూర్తి అవగాహన తో ప్రజాసమస్యలపై స్పందించాలని పిలుపునిచ్చారు. గుండాల నాగరాజు, నిమ్మల రాంబాబు, కొంగర అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నరాటి ప్రసాద్, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు బంది నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, ప్రజాసంఘాల నాయకులు చెన్నయ్య, వేముల కొండలరావు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, వేములపల్లి శ్రీను, మనేం వెంకన్న, శనగారపు శ్రీనివాసరావు నరహరి నాగేశ్వరరావు, వట్టి కొండ మేరమ్మ, ఎల్లంకి శివరావు, వగెల పద్మ, మేక రాంబాబు, చంచలపురి శ్రీనివాసరావు, సాయిల శ్రీను, జరుపుల మోహన్, మాలోత్ హరి, సుంకర రంగారావు, లావుడియా చందులాల్, ఎంద్రావత్ ప్రభావతి, మద్దుల వీర మోహన్ రావు, బానోత్ విజయ్, జక్కుల లింగేశ్వర్, ఆడపు పెద్ద వెంకటరామయ్య, భూక్యా రమేష్, ఆవుల సతీష్, వనపర్ల జకరయ్య, లచ్చిరాం, చల్లా కృష్ణ, ఉంద్రావత్ రవి, నిట్టమృత్ రావు, వజ్జ వాసు, కుంజా రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న యువకిశోరం

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో సోమవారం రాత్రి స్థానిక చెరువు కట్ట ప్రాంతంలో ఒక గేదె మృతి చెందింది. 12 గంటలు దాటినప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడంతో ఈ విషయాన్ని యూత్ కాంగ్రెస్ నాయకులు సుమిత్ కోరి ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వివరించారు. అనంతరం ఆయన ఆదేశాల మేరకు సుమిత్ కోరి తన సోదరులు, స్నేహితులతో కలిసి ట్రాక్టర్ పై అధికష్టం మీద ఆ గేదెను ఎక్కించి దాన సంస్కారాలను జరిపించారు. సుమిత్ కోరి చేసిన ఈ సాహసాన్ని పలువురు అభినందించారు. ఇల్లందు డిఎస్పి చంద్రబాబు, సీఐ బత్తుల సత్యనారాయణ సైతం అభినందిస్తూ గంజాయి, ధూమపానం మూలంగా యువత చెడు



మార్గాలను అవలంబిస్తున్నారని, వాటిని అరికట్టడం కోసం సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి తన వంతు కృషి చేయాలని వారు సుమిత్ కోరిని ఆదేశించారు.

# 6వ బెటాలియన్‌ను సందర్శించిన జిల్లా ఎస్ పి

### ఎస్‌డిఆర్ఎఫ్ పరికరాల పరిశీలన



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపారిధిలో చాతకొండలోని 6వ బెటాలియన్ కమాండెంట్ డి .శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం 6వ బెటాలియన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా నూతనంగా 100 మందిచే ఏర్పాటు చేసిన స్టేట్ డిసాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్‌డిఆర్ఎఫ్) బెటాలియన్ పోలీస్ సిబ్బంది యొక్క అధునాతనమైన పరికరాలను పరిశీలించారు. అనంతరం ఎస్ పి మాట్లాడుతూ ఏ విధమైన విపత్తులు, ప్రమాదాలు, వరదలు సంభవించిన ఎస్‌డిఆర్ఎఫ్ టీం ముందుండి ప్రజలను కాపాడి వారికి రక్షణగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమాండెంట్ డి.శ్రీనివాసరావు, ఆర్.ఐ లు,బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సహాయ ఉపకరణముల కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనిన



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణాల కొరకు అర్హులైన వారి నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనిన మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసారు. రిట్రో ఫిట్టేడ్ మోటార్ వాహనాలు 51, బ్యాటరీ వీల్ చైర్లు 15 , మొబైల్ బిజినెస్ బ్యాటరీ వీల్ చైర్లు20 , బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో 1 , హైబ్రిడ్ వీల్ చైర్ 5, లాప్టాప్స్ 23 , టాబ్స్ 13 , 5జీ స్మార్ట్ ఫోన్ 3 , ట్రై సైకిల్ వీల్ చైర్లు వినికిడి యంత్రాలు కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హతను అనుసరించి సహాయ ఉపకరణముల కొరకు ఈనెల 18లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చేసుకున్న దరఖాస్తులను జిల్లా సంక్షేమ శాఖ అధికారి మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం ఐడిఓసి, గ్రౌండ్ ఫ్లోర్ 1లో దరఖాస్తులు అందించవలసిందిగా కోరారు. ఇతర వివరముల కొరకు 6301981960, 8331006010. నంబర్లను సంప్రదించాలని కోరారు.

# రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన నోయల్ విన్సెంట్




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వి.వి.యన్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 7 నుండి 8 తేదీల వరకు జరిగిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్వంచకు చెందిన శ్రీవిద్య స్కూల్ పదవ తరగతి విద్యార్థి పి.నోయల్ విన్సెంట్ అద్భుత ప్రదర్శన ఇచ్చి అండర్-17, అండర్-19 బాలుర డబుల్స్ విభాగాల్లో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన నోయల్ కి ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు డా. యుగంధర్ రెడ్డి , జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఇంటూరి రవికుమార్ , డా. సావిత్రి , కోచ్ అఫ్జల్,స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షుడు చిలకబత్తిని వీరయ్య, శ్రీవిద్య స్కూల్ ప్రిన్సిపాల్ స్వప్న,తదితరులు సన్మానించి, అభినందనలు తెలిపారు.

# ఈనెల 27న పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక సర్వీస్



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం బస్సు డిపో నుండి పుణ్యక్షేత్రాలకు ఒక్కరోజు టూర్ ప్యాకేజీ ప్రత్యేక డీలక్స్ బస్సు సర్వీస్ ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ మలగం దేవేందర్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27న శుక్రవారం రాత్రి 8 గంటలకు కొత్తగూడెం బస్టాండ్ నుండి బయలుదేరి వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి స్వామి, కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనం తిరుగు ప్రయాణంలో వరంగల్ వేయి స్తంభాల గుడి,భద్రకాళి అమ్మవారి దర్శనం ఉంటుందని తెలిపారు. అదే రోజు శుక్రవారం ఉదయం 5 గంటలకు డిలక్స్ బస్సు ఇల్లందు నుండి బయలు దేరి వరంగల్ లో భద్రకాళి దర్శనం, వేయి స్తంభాల గుడి, రామప్ప గుడి,లక్నవరం తిరుగు ప్రయాణంలో మల్లూరు శ్రీ నరసింహా స్వామి టెంపుల్ పాల్వంచ పెద్దమ్మ తల్లి టెంపుల్ గుడి దర్శనం ఉంటుందని తెలియజేశారు. చార్జీ వివరాలు కొత్తగూడెం నుండి పెద్దలకు రూ 1310 లు, పిల్లలకు రూ 660లు, అదేవిధంగా ఇల్లందు నుండి పెద్దలకు రూ1280లు, పిల్లలకు రూ.650.లు ఉంటుందని తెలియజేసారు. మరిన్ని వివరాలకు కొత్తగూడెం.డిపో 9959225959, 7382858008, 7382858258,ఇల్లందు డిపో 9346728893 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# ఈ నెల 12న పాఠశాలు పునః ప్రారంభం



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) -** ఈ నెల 12న పాఠశాలలో పునః ప్రారంభం సందర్భంగా అన్ని పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్ది, మామిడి తోరణాలతో అలంకరణ చేసి, పండగ వాతావరణం లో విద్యార్థులను ఆహ్వానించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్, లోకల్ బాడీ, విద్యా చందన పేర్కొన్నారు. మంగళవారం జిల్లా డిఆర్డిఏ కార్యాలయంలో అన్ని మండలాల మండల అభివృద్ధి అధికారులు, మండల విద్యాధికారులు, ఏ.పి.ఎం లతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆమె మాట్లాడారు. పాఠశాల ప్రారంభానికి ముందే విద్యార్థులకు అందవలసిన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు పాఠశాలకు చేరేలా చూసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత విభాగాలతో సంప్రదించి ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. బడిబాట షెడ్యూల్ ప్రకారం ఇంటింటికి వెళ్లి సర్వే చేసి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత యూనిఫామ్, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం, డిజిటల్ విధానంలో తరగతుల బోధన, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) ద్వారా నాణ్యమైన విద్య బోధన మౌలిక వసతులతో కూడిన భవనాలు వంటి సదుపాయాలగూర్చి వివరించి ప్రజలను చైతన్య పరచాలన్నారు. నీరు నిలువ ఉండే ప్రాంతాన్ని బట్టి ప్రతి పాఠశాలలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి మాట్లాడుతూ పాఠశాలలు 12వ తేదీన ప్రారంభం అవుతున్న సందర్భంగా, పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలు పొదలు శుభ్రం చేసి విషపురుగులు లేకుండా పాఠశాలలోని తరగతి గదులు శుభ్రం చేసుకోవాలన్నారు. విద్యార్థులను, తల్లిదండ్రులను, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులను, స్థానిక రిటైర్డ్ ఉద్యోగులను ఆహ్వానించి తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి 2025-26 వ విద్యా సంవత్సరమునకు సంబంధించిన పాఠశాల విద్యా ప్రణాళికను తయారు చేసుకోవాలన్నారు. అంగన్వాడీ టీచర్ల సహకారంతో, గ్రామంలోని 5సం. రాలు నిండిన ప్రతి పిల్లవాడు కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా 100% నమోదుకు కృషి చేయాలని సూచించారు. గ్రామంలో బడి బయట పిల్లలు ఎవరైనా ఉంటే వారిని వెంటనే పాఠశాలల్లో చేర్పించి బడిబయట పిల్లలు లేని గ్రామంగా చూసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు అన్ని పాఠశాలల్లో ఆరు రకాల చెట్లు, ఐదు రకాల ఔషధ మొక్కలు పెంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. బడిబాట కార్యక్రమానికి సంబంధించి రోజువారి షెడ్యూల్డ్ ప్రకారం కార్యక్రమాలను నిర్వహించి, ప్రతిరోజు బడిబాట రిపోర్టును, యూనిఫారం వివరాలను ఐ.ఎస్.ఎం.ఎస్ (స్కూల్ ఎడ్యుకేషన్ యాప్)లో ప్రధానోపాధ్యాయులు నమోదు చేయాలన్నారు. విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ (విఈఆర్ ) ను ప్రధానోపాధ్యాయులు అప్డేట్ చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్ డిఓ నీలేష్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ లు యస్. కె. సైదులు, ఎన్. సతీష్ కుమార్, డిపిఎం లు రంగారావు, నాగజ్యోతి, ఎంపీడీఓ, ఎంఈఓ , ఏపిఎం లు పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంస్కృతిక పోటీల్లో రాణించాలి






### జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) -** విద్యార్థులు సాంస్కృతిక పోటీల్లో, క్రీడల్లో రాణించినప్పుడే వారు మానసిక ఉల్లాసంగా ఉంటారని జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. పట్టణంలోని రైల్వే ఫంక్షన్ హాల్ లో కొత్తగూడెం ఫిలిం ఆర్టిస్ట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సూపర్ డాన్స్ సీజన్-10 పోటీలకు ముఖ్య అతిథిగా కామేష్ హాజరై డాన్స్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉదయం నుంచి రాత్రి వరకు కేవలం పుస్తకాలకే పరిమితం చేస్తున్నారని అన్నారు. అలా కాకుండా ప్రతీ ఒక్కరిలో అంతర్లీనంగా ప్రతిభ దాగి ఉంటుందని ఆ ప్రతిభను గుర్తించి, వారికి తగిన శిక్షణను ఇస్తే అద్భుతాలు సృష్టించవచ్చునని అన్నారు. డాన్స్ పోటీలకు విచ్చేసిన చిన్నారులను చూస్తుంటే ముచ్చటేస్తుందన్నారు. ఎలాంటి బెరుకు లేకుండా చిన్నారులు అద్భుతంగా తమ నృత్యాన్ని ప్రదర్శించారని కొనియాడారు. కొత్తగూడెం కళాకారులు జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర,జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. సూపర్ డ్యాన్సర్ 1వ సిరీస్ వల్లే 10 సిరీస్ పోటీలు చాలా చక్కగా నిర్వహించిన డాన్స్ మాస్టర్ ప్రభురాజ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తెరాలా లక్ష్మీ, వీరభద్రం, భవాని, ఆలీ, పుష్కల్, కమల్, కృష్ణ, యాకూబ్, వినయ్, గోవింద్, క్రాంతి కుమార్, శ్రీను, పూల రవీందర్, శ్యామ్, ప్రవీణ్, పద్మప్రియ పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియా డి.వై.జి.ఎం బదిలీ

### సన్మానించిన ఐఎన్టియుసి నాయకులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)-** కొత్తగూడెం ఏరియాలోని జియం కార్యాలయంలో డి.వై.జి.ఎం,(పర్సనల్) గా విధులు నిర్వహిస్తున్న బి.శివకేశవరావు కార్పొరేట్ సిపిఆర్ఎంఎస్, ఎన్.ఈ, ఈ.డి.సి.పి.ఎస్. ట్రస్ట్,కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఆధ్వ ర్యంలో ఐఎన్టియుసి నాయకులు మంగళవారం జిఎం పర్సనల్ జి.శివకేశవరావుకు పూల బొకే ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాలో డివైజిఎం పర్సనల్ గా జీఎం కార్యాలయంలో 21 నెలలు విధులు నిర్వహించారని తెలిపారు. వారు విధి నిర్వహణలో ఉద్యోగులు రావలసిన ప్రమోషన్లు, అలాగే క్వార్టర్స్ సీనియార్టీని బట్టి ఉద్యోగులకు కేటాయించడం జరిగిందన్నారు. సింగరేణి సంస్థలో పలు కార్యక్రమాలు విజయవంతం చేయడంలో వారు విశేష కృషి చేశారని, అన్ని విధాల వారు సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరావు, చీఫ్ ఆర్గనైజర్ సెక్రెటరీ ఎస్కే గౌస్, ట్రెజరర్ భీముడు, ఫిట్ కార్యదర్శులు చిలుక రాజయ్య,గోపు కుమార స్వామి, ఎం.డి.సత్తార్ పాష, కే నట్రాజ్, సిహెచ్.సాగర్ సంఘరావు, మల్లికార్జున్, సెంట్రల్, బ్రాంచ్ కార్యదర్శిలు, సకినాల సమ్మయ్య, కాసర్ల సమ్మయ్య, మేంగని అశోక్, పోషం శ్రీనివాస్, కల్వల శ్రీనివాస్, ఎం కొమురయ్య, నాయకులు కుమారస్వామి, మొయినుద్దీన్, ఉమర్, ప్రసాద్, కిషోర్, గుత్తుల రవి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మారుపేరులో మార్పు సమస్య పరిష్కారం దిశగా అడుగులు

**కార్మికులకు పెర్క్స్ పై ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వాలి**

**భవిష్యత్తు కోసం కొత్త గనుల ప్రారంభాన్ని వేగవంతం చేయాలి**

**ఐఎన్ టియూసిసెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్**




**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** ఐఎన్ టియూసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృషి ఫలితంగా సింగరేణిలో అనేక ఏళ్లుగా ఎదురు చూస్తున్న మారుపేరులో మార్పు సమస్య పరిష్కారం దిశగా ముందుకు అడుగులు వేస్తున్నట్లు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ పేర్కొన్నారు. మంగళవారం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ – ఐఎన్ టియూసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో త్యాగరాజన్ మాట్లాడుతూ ఐ ఎన్ టియూసి సెక్రెటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ని కలిసి సింగరేణిలో నెలకొన్న పలు సంస్థలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారని పేర్కొన్నారు. వాటిలో ప్రధానంగా, సింగరేణిలో దీర్ఘ కాలిక సమస్య అయినా మారుపేర్ల మార్పు సమస్యపై వారు కూలంకషంగా చర్చించారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కోల్ బెల్ట్ ఏరియా మంత్రి శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక కృషితో అనేక కీలక చర్యల గురించి వివరించారని తెలిపారు. వేలాది కార్మికుల ఎన్నో ఏళ్ల నెరవేరని 35–40 ఏళ్ల వయో పరిమితి పెంపు, కాంట్రాక్ట్ కార్మికులకు రూ 5వేలు బోనస్, రూ 1 కోటి ప్రమాద బీమా వంటి పలు సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వంవచ్చిన వెంటనే పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సింగరేణి లో ఎన్ని ఏళ్లుగా చాలా మంది కార్మికులు మారు పేర్ల మార్పు వల్ల ఇబ్బంది పడుతున్నారని వారికి తెలియచేసారు. సమస్య పై సానుకూలంగా స్పందించిన భట్టి విక్రమార్క మారుపేర్ల మార్పును ప్రభుత్వం అనుమతించేందుకు అంగీకారం తెలిపారు. అయితే, తద్వారా తలెత్తే న్యాయ సంబంధమైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని, వాటికి పరిష్కారం చూపేలా యాజమాన్యానికి తగిన సూచనలు ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా సిఐఎల్ ఉద్యోగుల తరహాలో ఎస్ సి సి ఎల్ కార్మికులకు పెర్క్స్ పై ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వాలని, 'ఓన్ యువర్ ఓన్ హౌస్' పథకాన్ని అమలు చేయాలని, కార్పొరేట్ మెడికల్ బోర్డు నియమాల్లో మార్పులు చేయాలని, ఉద్యోగం నుండి తొలగింపబడిన మైనింగ్ సిబ్బందికి ఒక్కసారి అవకాశమివ్వాలని కోరారు. హైదరాబాద్‌లో 100 రోజుల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలని, ఎస్సిసిఎల్ లో ఐటి కంపెనీ ఏర్పాటు చేయాలని, స్థానిక ఉద్యోగాలను పెంచేందుకు అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుచేయాలన. పెండింగ్‌లో ఉన్న 3,700కు పైగా ఉద్యోగితులకు సంబంధించిన కేసుల కోసం ఒకసారి లోక్ అదాలత్ నిర్వహించి పరిష్కరించాలని, భవిష్యత్తు కోసం కొత్త గనుల ప్రారంభాన్ని వేగవంతం చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనలపై భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందిస్తూ, వీలైనంత త్వరగా పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో రీజినల్ జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, సెంట్రల్ సెక్రెటరీ అభిషేక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతంబార్ రావు, ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, కార్పొరేట్ బ్రాంచ్ సెక్రెటరీలు సునీల్, మహేష్ కుమార్, పిట్ సెక్రెటరీ లు గోపు కుమార్, సురేందర్, భీముడు, ఐఎన్ టియూసి నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల 12న దిశా సర్వసభ్య సమావేశం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)** – ఈనెల 12వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఐడిఓసి కార్యాలయంలో దిశా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. దిశా కమిటీ చైర్మన్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి కో చైర్మన్ మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లాకు చెందిన శాసనమండలి, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో చేపడుతున్న పనుల పై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.

## విత్తిన వరి పంటను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని అన్న ద్రైవం రెవెన్యూలో నేరుగా విత్తిన వరి పంటను మంగళవారం అశ్వరావుపేట డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు పి రవికుమార్ పరిశీలించారు. ఈ పద్ధతి తో సాగు చేయడం వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని, మండలంలోని రైతులు ఈ పద్ధతి ద్వారా వ్యవసాయం చేయాలన్నారు ముఖ్యంగా రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి జి అనూష ఏఈఓ ప్రశాంత్, రైతులు కాటేని మార్కండేశ్వర రావు, మండపాటి శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.

# మండలపల్లి గ్రామ పంచాయతి కార్యదర్శి మహాదేవ గోపి పనితీరు భేష్..








**ప్రజలు మన్ననలు పొందుతున్న పంచాయతీ అధికారులు**

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అరకొర నిధులు విడుదల చేస్తుండటంతో గ్రామ పంచాయతీల పరిపాలన పంచాయతీ కార్యదర్శులకు గుదిబండలా మారింది. ఈ క్రమంలోని గ్రామపంచాయతీలలో నీటి పన్ను ఇంటి పన్నులు వసూలు కానప్పటికీ గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీలలో ఉన్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలకు అసౌకర్యం కలగకుండా పంచాయతీలను తీర్చిదిద్దుతు న్నారు. ఈ దిశలోనే మండల పరిధిలోని మండలపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి మహాదేవ గోపి పంచాయతీ పారిశుద్ధ్య విషయంలో పట్టు వీడని విక్రమార్కుడిలా నడుం బిగించి పారిశు ధ్యానికి ప్రత్యేక కృషి చేస్తున్నారు. మండల అభివృద్ధి అధికారి రవీంద్రారెడ్డి, మండల పంచాయతీ అధికారి రామారావు ప్రత్యేక ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ప్రజల మన్ననలు పొందాలని మండల పరిషత్ కార్యాలయంలో జరిగే పంచాయతీ కార్యదర్శుల ప్రతి సమావేశంలో ఆదేశాలు జారీ చేయడంతో తూచా తప్పకుండా మండల పంచాయతీ కార్యదర్శులు విధివిధానాలలో నిర్లక్ష్యం వహించకుండా గ్రామపంచాయతీలను విజయపథంలో నడిపిస్తున్నారు. ఎటువంటి ఆరోపణలకు తావు లేకుండా తమ గ్రామ పంచాయతీలను కంటికి రెప్పలా కాపాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామ పంచాయతీలకు విడుదల చేసే నిధులు తాత్కాలికంగా నిలిచిపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కూడా పంచాయతీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ గ్రామపంచాయతీల అభివృద్ధిపై గండి కొట్టినప్పటికీ పంచాయతీ కార్యదర్శులు వారికి వచ్చే జీతం డబ్బులను వీధిలైట్లు, గ్రామపంచాయతీ మోటారు మరమ్మతులకు, గ్రామ పంచాయతీల అవసరాల నిమిత్తం ఖర్చు చేస్తూ పంచాయతీల ప్రజల సంక్షేమం కోసం నిత్యం కృషి చేస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శుల కృషిని పలు పంచాయతీల ప్రజలు కొనియాడుతున్నారు. ఈ దిశలోనే పంచాయతీ వ్యవస్థ అస్తవ్యస్తాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి గ్రామపంచాయతీ ఎన్నికలు సాధ్యమైనంత త్వరగా నిర్వహించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఈ నెల 14న జరిగే మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్..**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** మాలలు తమ హక్కుల సాధనకై పోరాటానికి సిద్ధం కావాలని ఆ సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీ అల్లాడి పాల్ రాజు అన్నారు. ఈనెల14న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగనున్న మాలల ఆత్మీయ సమ్మేళన సభకు మాలలు ఐక్యతతో తరలివెళ్లి సభను జయప్రదం చేయాలని అయన పిలుపునిచ్చారు. మంగళవారం ఏఎంసీ కాలనీయందు దేగల శివ అధ్యక్షతన జరిగిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నకు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భద్రాద్రి జిల్లా పరిధిలోని 23 మండలాల నుండి మాల మహానాడు నాయకులు కార్యకర్తలు మాల మేధావులు, మాల ఉద్యోగులు, మాల యువకులు, మాల మహిళలు, మాల విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని మాలల ఐక్యతను చాటాలని కోరారు. ఈ సందర్భంగా మాలల ఆత్మీయ సమ్మేళన సభకు సంబంధించిన బ్రోచర్లను ఆయన చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు అల్లాడి రాజు, వెంకటేశ్వర్లు, తిరుమల కుమార్ ,తుమ్మల రాణి,కే సంధ్య, దేగల వెంకటమ్మ, భాస్కర్ రావు, ఎర్ర పోతుల నర్సమ్మ, కళావతి ,రాయపూడి లక్ష్మి, అల్లాడి సునీత అల్లాడి కమల రాణి, సుధారాణి విజయ తుమ్మల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుడు కి రూ. 15 వేల ఆర్థిక సహాయం

**అందించిన ఐటీసీ ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గా ప్రసాద్**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ ) :** భద్రాచలంలో బెస్ట్ క్రికెట్ అకాడమీ లో శిక్షణ పొందుతు ఇటీవల హైదరాబాదులో జరిగినటువంటి క్రికెట్ లీగ్ ఫ్రెండ్లీ మ్యాచ్లో 73 బంతుల్లో 214 పరుగులు చేసి 17 సిక్సులు 22 ఫోర్లు సాధించిన జి.ప్రసన్నకుమార్ ఆర్థికంగా పేదవాడు. ఈ విషయాన్ని భద్రాచలం రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు క్రికెట్ అభిమాని షేక్ అజీమ్ ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లడంతో పాకాల దుర్గాప్రసాద్ తన నివాసంలో ప్రసన్నకుమార్ కు శాలవతో సత్కరించి క్రికెట్ కిట్ కు కావాల్సిన రూ 15వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచ్ శ్రావణ్ తేజ క్రీడాకారులు పాల్గొన్నారు.

# గోదావరిలో మృతదేహం లభ్యం



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) –** మల్లేపల్లి గోదావరి నది సమీపంలో వ్యక్తి మృతదేహం లభ్యం. సోమవారం గోదావరి నది ఒడ్డున ద్విచక్ర వాహనం వదిలి వెళ్లిపోవడంతో వాహనం ఆధారంగా వివరాలు సేకరిస్తే చనిపోయిన వ్యక్తి పినపాకమండలం తోగూడెం గ్రామానికి చెందిన యూసఫ్(45) గా పోలీసులు గుర్తించారు. మృతుడు మణుగూరు మండలం గ్రేస్ మిషన్ చర్చిలో పాస్టర్ గా పనిచేస్తున్నాడు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# సెక్రటరీ సోనాలికి కన్నీటి నివాళులు

## – కార్యదర్శుల సమస్యల పరిష్కరించాలని వినతి పత్రం




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

విధి నిర్వహణకు సూటి పై వెళుతున్న పెనుబల్లి మండలం రామచంద్ర రావు బంజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి బానోతు సోనాలి సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. సోనాలి మృతి పట్ల పెనుబల్లి మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో అధ్యక్షతన సంతాపసభను నిర్వహించారు. ఈ సంతాప సభకు ఎంపీడీవో అన్నపూర్ణ, ఎంపీఓ ఉపేంద్ర పెనుబల్లి మండల గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సోనాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. సోనాలి అకాల మరణం దిగ్భ్రాంతిని గురి చేసిందని సోనాలి మరణం విచారకరమని ఎంపీడీవో అన్నపూర్ణ, ఎంపీఓ ఉపేంద్రయ్య లు భావోద్యోగానికి గురయ్యారు. పంచాయతీ కార్యదర్శి గా అధికారుల ఆదేశాలను పాటిస్తూ గ్రామపంచాయతీలోని సమస్యల ను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరించేదని రామచంద్రపురం గ్రామంలో ఈ ప్రజలు మన్నలను పొందిందని వారు ఈ సందర్భంగా వాఖ్యానించారు. మండలంలో, రామచంద్ర రావు బంజర్ గ్రామంలో ప్రజల్లో తలలో నాలుకగా మెలిగిందని నేడు సోనాలి మన మధ్య లేకపోవడం చారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం పంచాయతి కారుదర్సులు ఎంపిడిఓ అన్నపూర్ణ కు వినతి పత్రం అందించారు. గ్రామ పంచాయతీ కి పెండింగ్ నిధులు విడుదల చేయాలనీ కోరారు.తమ శాఖ కు సంబంధం లేని ఇతర శాఖల ఆదేశాలు లేకుండా పనిబారం తగ్గించాలని కోరారు. జేపీస్ నాలుగు సంవత్సరాలు సర్వీస్ గా పరిగణించాలని యాపుల ద్వారా తమ వ్యక్తిగత సమాచారం ఇతరుల చేతులకు పోయి ముఖ్యంగా మహిళా కార్యదర్శులకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని అనేక సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట

## – సెల్ఫీ విత్ అంగన్వాడితో సంబరాలు.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మంగళవారం నాడు స్థానిక అయ్యగారి పేట నేతాజీ రోడ్ లో గల అంగన్వాడి సెంటర్లో ఇష్టారం సెక్టర్ నందు సిడ పిఓ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా సెల్ఫీ విత్ అంగన్వాడి అను కార్యక్రమమును ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రాలను అందంగా తోరణాలను కట్టి , అందంగా ముగ్గులతో అలంకరించి అంగన్వాడికి విచ్చేసిన పెద్దలను పిల్లలను ఘన స్వాగతం చెబుతూ ఏ ఎల్ ఏ ఎస్ సి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో 5 సంవత్సరాలు నిండిన వారిని స్కూల్లో చేర్పించడం , 3 సంవత్సరాల పిల్లల్ని అంగన్వాడి సెంటర్లు చేర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఆర్ రజిని, అంగన్వాడీ టీచర్లు విజయమ్మ ,ఉష , పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టిపిసిసి జనరల్ సెక్రెటరీకి శుభాకాంక్షలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కి విఎం బంజర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి, మల్లికార్జున కర్గే, కేసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి, తుమ్మలలకు విఎం బంజర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, వంగా నిరంజన్, ముఖ్య ప్రసాద్ తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొనసాగుతున్న సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు




**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

సిపిఎం పార్టీ మధిర డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులు చిరునోముల సిపిఎం శాఖ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా బోనకల్ లోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో కొనసాగుతున్నాయి. మంగళవారం జరిగిన రాజకీయ శిక్షణ తరగతుల్లో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు, విద్యావిభాగం సభ్యులు బండారు రమేష్ బోధిస్తూ పెట్టుబడిదారీ సమాజంలో శ్రమకు కష్టజీవులకు విలువ ఉండదని, అనే ఆయుధాన్ని కార్యకర్తలకు ఎక్కించాలన్నారు. దోపిడీ సమాజంలో కమ్యూనిస్టులు ఉంటారని, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తారన్నారు. కార్యకర్తలకు సిద్ధాంతం పై అవగాహన కల్పించేందుకు ఈ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలో కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ సిపిఎం పార్టీ మాత్రమేనని సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు పోలేపల్లి సోమయ్య అన్నారు. పార్టీ కార్యక్రమం – సిపిఎం విశిష్టతపై పార్టీ ప్రతినిధులకు, కార్యకర్తలకు బోధించారు దోపిడీ లేని సమసమాజ నిర్మాణం కోసం సిపిఎం పోరాటం చేస్తుందన్నారు. వర్గ పోరాటాల ద్వారానే సమసమాజ స్థాపన సాధ్యమవుతుందన్నారు. సంపద సృష్టికర్తల ప్రజలు రైతులు కార్మికులేనని, కానీ బూర్జువా పార్టీలు మాత్రం పెట్టుబడిదారులు సంపద సృష్టికర్తలని చెప్పడం దారుణ మన్నారు. ఈ రాజకీయ శిక్షణ తరగతుల్లో సిపిఎం డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చింతలచెర్వు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శులు కిలారు సురేష్, బట్టు పురుషోత్తం, రాము, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాగమయికి, ఎమ్మెల్యే బాలకృష్ణకి శుభాకాంక్షలు

## – ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానందుకు టిపిసిసి జనరల్ సెక్రెటరీగా నియమితులైన సందర్భంగా కారాయి గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రాగమయి దయానంద్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. టిపిసిసి జనరల్ సెక్రటరీగా ఎమ్మెల్యే రాగమయి కి, సినీ నటుడు ఆంధ్రప్రదేశ్ హిందూపురం నియోజకవర్గం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ పాత కారాయి గూడెం స్థానిక కాంగ్రెస్ నాయకులు దూదిపాళ్ల ప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు.

# వర్ధంతి సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు కీ.శే. పుల్లఖండం దమయంతి 11వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు కోడలు పుల్లఖండం చంద్రశేఖర్ పద్మావతి వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ, దమయంతిగారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు మాధవరపు నాగేశ్వరరావు, పుల్లఖండం సత్యనారాయణమూర్తి, పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, బాబ్ల తదితరులు పాల్గొన్నారు.

# నేడు ముప్పికుంట్లలో సిపిఐ మండల మహాసభ

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మండలంలోని ముష్టికుంట్లలో నేడు సిపిఐ మండల 17 వ మహాసభ నిర్వహించనున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సభకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు తో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు.



## గ్రేస్‌లో మెగారక్తదాన శిబిరం విజయవంతం





వైరాసూర్యమేజర్ న్యూస్:- గ్రేస్ సర్వీస్ సొసైటీ, గ్రేస్ విద్యా సంస్థల అధినేత బిషప్ ఎం. జాకోబ్ జన్మదిన సందర్భంగా గ్రేస్ హాస్పిటల్ నందు మంగళవారం మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భ ంగా విద్యార్థులు, గ్రేస్ హాస్పిటల్ ఉద్యోగులు 150 మంది రక్తదానం చేశారు.అనంతరం జన్మదిన కేకును కట్ చేసి బిషప్ జాకబ్ కు శుభాకాంక్షలు అందజే శారు. ఈ కార్యక్రమంలో సామ్యూల్ జోసెఫ్ ,గ్రేస్ హాస్పిటల్ అధినేత డాక్టర్ విక్టోరియా ,ఎలిజబెత్, గ్రేస్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హాకీ సమ్మర్ క్యాంప్ నేటితో పూర్తి



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: సత్తుపల్లి పట్టణంలోని సింగరేణి కార్మికుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన పి.వి నరసింహారావు కాలనీలో సింగరేణి కార్మికుల పిల్లలకు విద్యతోపాటు క్రీడల్లో ఆసక్తి పెంపొందించాలని సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో కోచ్ బర్రె రాజకుమార్ పర్యవేక్షణలో గత నెల 4వ తారీఖు హాకీ సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులో 35 రోజులపాటు 40 మంది పిల్లలకు హాకీ క్రీడలో అవగాహన కల్పిస్తూ తర్ఫీదు ఇచ్చారు . మరో రెండు రోజుల్లో నూతన విద్యా సంవత్సరం మొదలవుతుండడంతో సోమవారం క్రీడ సమ్మర్ క్యాంపుకు విరామం పలికి వాలిడిక్టరీ ఫంక్షన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సింగరేణి వెల్ఫేర్ ఆఫీసర్ దేవదాసు, ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ నరసింహారావు హాజరై హాకీ క్రీడ పట్ల పిల్లలకు మెలుకువలు నేర్పించిన కోచ్ బర్రె రాజకుమార్ ను ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి మురళి, క్రీడను అభ్యసించిన పిల్లల తల్లిదండ్రులు తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

-కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న అభిమానులు.



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: నటసింహం పద్మభూషణ్ , ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక బస్టాండ్ రింగ్ సెంటర్ నందు నందమూరి యువసేన అధ్వర్యంలో కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల, పట్టణ నందమూరి అభిమానులు పాల్గొనడం జరిగినది.

# భారతీయుల ఆత్మగౌరవ ప్రతీక శివాజీ మహారాజ్

## - జంగాల కాలనీకి ఛత్రపతి శివాజీ నగర్‌గా నామకరణం




పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..... పెనుబల్లి మండలం విఎం బంజర బుడగ జంగాల కాలనీ కి ఛత్రపతి శివాజీ నగర్ గా నామకరణం చేశారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభి షేకం మహోత్సవం రోజు హిందూ సామ్రాజ్య దినోత్సవాన్ని విఎం బంజర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుబల్లి మండలం వి ఎం బంజర్ గ్రామంలోని ఛత్రపతి శివాజీ నగర్ (జంగాలాకాలనీ)శివాజీ విగ్రహానికి సంచార జాతుల రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బు స్వామి, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముత్యాల శ్రవణ్ పూలమాలలు వేశారు. బుడగ జంగాల కాలనీకి ఛత్రపతి శివాజీ నగర్ గా కాలనీవాసులు పేరుని మార్చారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ సమాజాన్ని, సంస్కృతిని, ధర్మాన్ని సంరక్షించిన మహోన్నత వ్యక్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ అని భారతీయుల ఆత్మ గౌరవానికి ప్రతీక శివాజీ అని ఆర్ఎస్ఎస్ ప్రచార కార్యవర్గ సభ్యులు శివరామకృష్ణ పేర్కొన్నారు. శివాజీ పట్టాభిషేకంతో హిందూ సామ్రాజ్యం ఉనికిలోకి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోదా శ్రీనివాసరావు, పాలెపు సతీష్, స్వర్ణం సత్యనారాయణ, నాళ్ళ సురేష్, సత్తిబాబు, ఈశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సంబరాలు

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా కట్ల రంగారావు నియామకం పట్ల హర్షాతి రేఖలు

-ఘనంగా సన్మానాలు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



వైరాసూర్యమేజర్ న్యూస్:: వైరా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నిన్న ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో వైరాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల రంగారావు ను అధిష్టానం నియమించడం పట్ల వైరాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు వైరాలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పలు కుల సంఘాలు ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వైరా లోనికాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు మరియు స్థానిక క్రాస్ రోడ్ నందు బాంబులు పేల్చారు అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కట్ల రంగారావు విద్యార్థినాయకుడి నుండి ప్రస్తుత పీసీసీ ప్రధాన కార్యదర్శి వరకు 35 సంవత్సరాల పాటు ఎన్నో పదవులు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని గత బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో ఉద్యమాలు నిర్వహించి వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి పార్టీ అభ్యున్నతి కోసం కృషిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రేచర్లనాగేశ్వరావు, సయ్యద్ అన్వర్, రేచర్ల పుల్లయ్య, ధర్నా రాజశేఖర్, పణితి సైదులు, పణితి శీను గుత్తికొండ వీరబాబు, వీరాంజనెట్టి సీతారాములు,రేచర్ల సత్యం జాలాది రామకృష్ణ తేజావత్ రామకృష్ణ ముదిగొండ్ల మహేష్ మోల దుర్గాప్రసాద్ గుడిమళ్ల రత్తయ్య ఐలూరి మోహన్ రెడ్డి యామాల భాస్కర్ రేచర్ల విశ్వనాథం కంభంపాటిసత్యనారాయణ షేక్ రహీం కట్ల నాగరాజు కట్ల సంతోష్ షేక్ మోహిన్ శీలం ప్రభాకర్ రావు నరసింహారావు కురిసేటి వెంకటేశ్వర్లు తాండ్ర సైదులు గుత్తా నాగరాజు అబ్బురికాంతయ్య అమర్లపుడి నవీన్ దగ్గుపాటి రవి నాగరాజు షేక్ అఫ్జల్ షేక్ అంజద్ పాషా రేచర్ల రామారావు రేచర్ల శీను కట్ల సాయి ఒర్సు ఎల్లయ్య బొల్లం రామయ్య గద్దల నరసింహారావు మంద జీవన్ నారాయణ బండ్ల కృష్ణ నబి,అహ్మద్, తమ్మారపు శ్రీకాంత్, అడ్డు చింటూ కృష్ణ శీను తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో పూర్తి పరిష్కారం - ఎమ్మెల్యే రాగమయి

-ధరణి ద్వారా అనేక మంది రైతులకు నష్టం.

- మండాలపాడులో రెవెన్యూ సదస్సు

- పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్



పెనుపల్లి సూర్య మేజర్ న్యూస్.... గత ప్రభుత్వ ధరణి చట్టంలో అనేక అవకతవకలు జరిగాయని అనేక మంది రైతులు నష్టపోయారని భూభారతి చట్టం ద్వారా అన్ని రకాల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. భూ భారతి చట్టం 2025 లో భాగంగా మండాలపాడు గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వ ధరణి చట్టం ద్వారా అనేక మంది రైతులు నష్టపోయారని అన్నారు. అనేక అవకతవకలు జరిగాయని ఒకరి పేరు తో మరొకరి భూమి నమోదయి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని వాటిని పరిష్కరించేందుకు అప్పీ ల్ చేసుకునే వ్యవస్థ కూడా ధరణిలో లేదని ఆమె అన్నారు. ధరణిలో సమస్యలు పరిష్కరించేందుకు కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అటువంటి భూ సమస్యలు పరిష్కరించే విధంగా ధరణి స్థానంలో భూ భారతి చట్టం తీసుకొచ్చారని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా భూమి సమస్యలు తహసిల్దార్, ఆర్డీవోల ద్వారా రోజుల వ్యవధిలోనే పరిష్కారం లభిస్తుందని అన్నారు. జటిలమైన సమస్యలకు ఆరు నెలల వ్యవధి లోనే అతి తక్కువ ఖర్చుతో పరిష్కారం లభిస్తుందని అన్నారు. భూభారతితో రిజిస్ట్రేషన్స్, సాదా బైనమాలకు పరిష్కారం అవుతాయని నక్షతో సహ రికార్డులో ఉంటుందని అన్నారు. సాదా బైనమాలు, ఈ నామ్, గిఫ్ట్ భూములకి కూడా వెంటనే పరిష్కారం లభిస్తుందని వివరించారు. భూ భారతి చట్టం రైతుల పాలిట వరమని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానీ భూములకు కూడా పరిష్కారం ఈ చట్టంలో ఉంటుందని ఈ చట్టాన్ని తీసుకువచ్చిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేందర్, తాసిల్దార్ ఎస్.వి. నారాయణమూర్తి, ఆర్ ఐ భాస్కర్, పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంది వెంకటేశ్వర్‌రావు, పోతురాజు కిషోర్, పిల్లి నవజీవన్ బాబు, గాయం శ్రీను, సుబ్బారావు, ఆదినారాయణ, మండల పాడు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సమస్య సమస్య లాగే ఉంది

**– రాష్ట్రంలో బీసీ ఎమ్మెల్యే లేని ఒకే ఒక్క జిల్లా ఖమ్మం , –తీన్మార్ మల్లన్న**





**ఖమ్మం సూర్య మెజార్ న్యూస్ :**

పొడకండి రాంబాబు అధ్యక్షతన ఎంబి గార్డెన్లో పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ బహుజన రాజ్యాధికార సదస్సు నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఖమ్మం భౌతిక పరిస్థితి ఈ ప్రపంచంలో ఎక్కడా లేదని అన్నారు . 60 శాతం గా ఉన్న బీసీలకు నేటి వరకు కూడా శాసనసభకు రాజ్యసభకు వెళ్లకపోవడం అనేది బాధాకరమని . ఇక్కడ ఉన్న అన్ని రాజకీయ పార్టీలు కమ్మరెడ్లు పార్టీలో కావటం వల్ల ఇంత నష్టం జరిగింది అని అన్నారు ..

అందుకే బహుజన రాజకీయ ఉద్యమం ఖమ్మం నుంచే ప్రారంభం ఇస్తామని ... 2018 ఎన్నికల్లో ఖమ్మం జిల్లా నుండి ఎమ్మెల్యే , ఎంపీగా గెలిపించుకొని తీరుతామని సవాలు విసిరారు . జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఆది నుండి నేటి వరకు బీసీల రాజ్యంలోనే ప్రజల బతుకులు మారాయని కానీ అగ్రకుల రాజ్యంలో దళిత బహుజన జాతులు ఆత్మగౌరవం లేకుండా బతకాల్సిన పరిస్థితి వచ్చింది అని అన్నారు . అన్ని సమస్యలకు పరిష్కారం బహుజన రాజ్యమే అని చెప్పారు. ఖమ్మం ప్రజలు చైతన్యవంతమైన ప్రజలని బహుజన రాజ్య ఉద్యమం ఇక్కడి నుంచే ప్రారంభం కావాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు డి రాజారామ్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ , బీసీ టు స్టేట్ ప్రజెంట్ సుంకర శ్రీను , బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఒట్టే జానయ్య యాదవ్ , ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య , బీసీ జేఏసీ నాయకులు పాల్వంచ రామారావు , మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు ఆకుల గాంధీ , ముదిరాజ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు లింగన్న బోయిన లక్ష్మణ్ , ఎల్ హెచ్ బి ఎస్ నాయకులు భద్ర నాయక్ , పెళ్లూరి విజయ్ కుమార్ , పి ఆర్ దేవి , టీవీ రాజు , పల్లెపు సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటుంది

**– ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు**
**–నూతన వసతి గృహ సంక్షేమ అధికారులకు యూనియన్ సభ్యత్వం**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఇటీవల ఖమ్మం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ శాఖలలో నూతనంగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియమితులైన 27 మంది వసతి గృహ సంక్షేమ అధికారులకు టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొనిదెన(బుల్లెట్) శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో యూనియన్ సభ్యత్వం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, నూతనంగా ప్రభుత్వ ఉద్యోగులుగా వచ్చిన అందరికీ టీఎన్జీవోస్ యూనియన్ పక్షాన స్వాగతం తెలుపుతున్నామన్నారు. టీఎన్జీవోస్ యూనియన్ ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన నిరంతరం పోరాడుతూ, సమస్యల పరిష్కారంలో ముందుంటుందని,నూతనంగా ఉద్యోగంలోకి వచ్చిన మీరు యూనియన్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని, టీఎన్జీవోస్ యూనియన్ మీ అందరికీ ఎల్లవేళలా అండగా ఉంటుంది అని అన్నారు. వసతి గృహ సంక్షేమ అధికారులుగా పేద విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడంతో పాటు, విద్యాబుద్ధులు నేర్పటంలో మీరందరూ ముందుండాలని, మంచి ప్రభుత్వ ఉద్యోగులుగా పేరు తెచ్చుకోవాలని చెప్పారు. కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో మీకేమైనా సమస్యలు వస్తే, మీ ఫోరం అధ్యక్ష కార్యదర్శుల ద్వారా మా దృష్టికి తీసుకురండి, మా పరిధిలో ఉండే సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి , కోశాధికారి కే.తిరుపతిరావు, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్.విజయ, జి.కరుణాకర్, బాలాజీ, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ వద్దు..అంగన్వాడీయే ముద్దు

## –అంగన్వాడీ కేంద్రాలు రీఓపెనింగ్

**ఖమ్మం రూరల్ సూర్య మేజిన్ న్యూస్ :**








ం రూరల్ మండలంలో గుర్రాలపాడు అంగన్వాడి కేంద్రం ఓపెన్ చేశారు.పాత పిల్లలను కొత్త పిల్లలకి వెల్కమ్ చెప్పడం.అలాగే తల్లిదం డ్రుల లకు థాంక్యూ చెప్పడం. మన కొత్తగా మెనూ మార్చడానికి ఎగ్ బిర్యానీ అనే కాన్సెప్ట్ మొదలు పెట్టడం. బెల్ కొడితే భోజనం చేయాలి అనే కాన్సెప్ట్ ని పిల్లలకి తెలియజేయడం అటువంటి కార్యక్రమాలు. పిల్లలకి చిన్న చిన్న ఆక్ట్ ప్రీ స్కూల్కార్యక్రమాలు,గేమ్, క్రియేట్ యాక్టివి టీ,వెల్కమ్ చెప్పడము ఇలాంటివి చిన్నచిన్న యాక్టివిటీస్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాలు మన జిల్లా అధికారి అయిన డి డబ్ల్యూ రామ్ గోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగినది,మన సిడిపిఓ కమల ప్రియ మేడం ఆధ్వర్యంలో చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ షకీరా , సెక్రటరీ , అంగన్వాడీ టీచర్ జ్యోతి , అంగన్వాడి హెల్పర్ నీలిమ, అలాగే మన ప్రీస్కూల్ పిల్లల పిల్లలను జాయిన్ చేసిన తల్లులు పాత పిల్లల తల్లులు కొత్త పిల్లల తల్లులు గర్భిణీలు, బాలింతలు, కార్యక్రమానికి హాజరవడం జరిగింది. పిల్లలు బాగా చదువుకోవాలి అని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తెలియజేయాలని సూచించారు.

# సిఎస్ సి కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

**–బిసెర్ప్ ద్వారా మహిళల అభివృద్ధికి ప్రత్యేక కృషి**
**–బిసిఎస్ సీ కేంద్రాల తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కె. సునీల్ రెడ్డి**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



సిఎస్ సీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని సిఎస్ సీ కేంద్రాల తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కె.సునీల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తాళ్ల గూడెం, కామేపల్లి కేంద్రాలను మంగళవారం ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేర్ప్ ద్వారా మహిళలకు ఉత్తమ సేవలను అందించేందుకు ప్రత్యేక కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఎస్ హెచ్ జి వీయల్ ఈ లను చైతన్యపరిచి వారి ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. డిజిటల్ సేవలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి కేంద్రానికి వచ్చే వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించి మన్ననలు పొందాలని సూచించారు. మహిళా శక్తి ద్వారా మహిళలకు ఉత్తమ సర్వీసులను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ సురేష్, ముచ్చర్ల నిర్వాహకులు సతీష్, తాళ్ళ గూడెం సీఎస్ సీ వీఎల్ఈ తెల్లబోయిన అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మోతే నగర్ రోడ్ నెంబర్ 7 రోడ్డుని పరిశీలించిన బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్జెసి కృష్ణ

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఖమ్మం నగరం లోని మోతేనగర్ రోడ్ నెంబర్ 7 లో కంకర పోసి న ప్రాంతాన్ని పరిశీలించిన బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ .ఈ సందర్భంగా కంకర వేసి 6నెలలు గడుస్తున్నా ఇంతవరకు సీసీ రోడ్ వేయలేదని స్థానికులు ఆయన దృష్టి కి తీసుకు వచ్చారు.దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు.దీనికి కృష్ణ మాట్లాడుతూ అధికారుల దృష్టి కి తీసుకెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు. బోజడ్ల రామమోహన్ రావు,మాటేటి కిరణ్,దరిపల్లి శ్రీనివాస్, గండమాళ్ళ సంగయ్య ,గుగులోత్ నరేష్, కొండం కరుణాకర్,ఎస్. కె.రఫీ, ఎస్. కె .జానీపాషా,ఎస్. కె .సలీం,పుల్లారావు,కనకా లక్ష్మి,శాంతి తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా ముగిసిన బాల్ బ్యాట్మెంటన్ శిక్షణా శిబిరం

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మే 1 నుండి జూన్ 6 వరకు జరిగిన బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసినట్లు సీనియర్ క్రీడాకారుడు, కోచ్, శాంతి స్నేహ యూత్ అధ్యక్షులు అమరేసి లింగయ్య మంగళవారం తెలిపారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి పర్యవేక్షణలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు శిక్షణ అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ శిక్షణా క్రీడల్లో సుమారు 30 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ సబ్ జూనియర్స్ పోటీల్లో తమ సత్తా చాటి విధంగా శిక్షణను అందించామన్నారు. గత 35 రోజులుగా బాల్ బ్యాడ్మింటన్ క్రీడా శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు డివైఎస్డిఓ వారు పంపిన మెడల్స్ ను బహుకరించారు. క్రీడాకారుల అభ్యర్ధన మేరకు మరో 10 రోజులపాటు శిక్షణా శిబిరం కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు శేషగిరి, తంగేళ్ల ఉపేందర్, కనకపుడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టులో కూనంనేని విజయం

## -ఇల్లందులో ర్యాలీ నిర్వహించిన సిపిఐ ఎఐటియుసి కార్యకర్తలు

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పై హైకోర్టు లో ఉన్న కేసు ను కొట్టి వేయడంతో స్థానిక సిపిఐ, ఏఐటీయూసీ కార్యకర్తలు పట్టణంలో ర్యాలీ నిర్వహించి పాత బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె సారయ్య మాట్లాడుతూ 2023 నవంబర్ మాసంలో జరిగిన ఎన్నికల్లో ప్రజలు అపూర్వ విజయాన్ని అందిస్తే ప్రజల విశ్వాసాన్ని అపహాస్యం పాలు చేయాలని కొందరు ప్రయత్నించారనీ, ప్రజాభిమానం పక్షాన న్యాయం నిలబడుతుందన్న నానుడి నిజం చేస్తూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు కమ్యూనిస్టు వ్యతిరేకులను భంగపాటుకు గురి చేసిందనీ అన్నారు. అత్యున్నత న్యాయస్థానం తీర్పుతో కూనంనేనికి మరో విజయం దక్కిందనీ,2023 ఎన్నికల్లో కొత్తగూడెం నియోజక వర్గం నుంచి సిపిఐ అభ్యర్థిగా పోటీ చేసిన కూనంనేని సాంబశివరావుకు నియోజక వర్గ ప్రజలు పట్టం కట్టారు. కూనంనేని ప్రజాభిమానం ముందు నిలబడలేక ఎన్నికల్లో చతికిలబడిన కొందరు ఎన్నికల అఫిడవిట్లో తప్పుందని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ తర్వాత న్యాయస్థానం కూనంనేనిపై దాఖలైన పిటిషన్ ను కొట్టివేస్తూ సోమవారం తీర్పునిచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ




జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాసరావు, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, టిజీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, ఫిట్ కార్యదర్శులు నూనె శ్రీనివాస్, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, మాషం భూషనమ్, దాట్ల వేంకటేశ్వర్లు, పి యుగేందర్ ,మంచాల వేంకటేశ్వర్లు, బొల్లేద్దుల శ్రీనివాస్, పైడి రాజు, గుడిపెల్లి భాస్కర్, ఓరం శ్రీనివాస్, ఆలేం రాఘవేంద్రరావు, దీన్ దయాల్, మసూద్ అలి,రాము, చిక్కా శ్రీనివాస్, మురహరి, గాదె పాపరావు, హూసేన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత...

## -సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి...

## -టేకులపల్లి సొసైటీ వైస్ చైర్మన్ తమ్మినేని విజయలక్ష్మి



ఖమ్మం రూరల్ సూర్య మేజార్ న్యూస్: ఖమ్మం రూరల్ మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆంధ్ర బ్యాంక్



సొసైటీ వైస్ చైర్మన్ తమ్మినేని విజయలక్ష్మి లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు.గ్రామానికి చెందిన వేగినాటి వెంకటేశ్వర్లుకు మంజూరైన 37,500 రూపాయలు,ఎస్కే .సొంద్ మియాకు మంజూరైన 28 వేలు, గజ్జి లక్ష్మికి మంజూరైన 15 వేలు,సోమనబోయిన రేణుకకు మంజూరైన 15 వేలు,నునవాత్ శ్రీనుకు మంజూరైన 10 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తమ్మినేని విజయలక్ష్మి మాట్లాడారు.అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు తమ్మినేని కోటేశ్వర రావు,మండల నాయకులు తమ్మినేని కమలమ్మ ,మడిపల్లి వెంకన్న,యల్లంపల్లి నాగయ్య,మద్రి బాబు, సన్మతి రావు, పగిడిపల్లి ఉపేందర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి...

## -ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పునుకుల సుధాకర్

ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్: ఖమ్మం రూరల్ అనుమతులు లేని ప్రైవేటు పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పునుకుల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యుడు గాదె వరుణ్ కుమార్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ...ప్రైవేటు పాఠశాల,కళాశాలలో




విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నిర్ధారణ చేసి,బహిరంగంగా బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రైవేట్ విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాలు,దుస్తులు,స్టేషనరీ అక్రమంగా అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని విమర్శించారు.జిల్లా విద్యాధికారి,కలెక్టర్ వెంటనే స్పందించి అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాల కళాశాలలను సీజ్ చేసి,ఫీజులు నియంత్రణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు,పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు హరీష్,నాయకులు సాయి, కృష్ణ,సుశాంత్ పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాల్లో నీటి నిలవలేకుండా చూసుకోవాలి

## - వైద్యాధికారి ప్రియంక..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-



ఇంటి పరిసరాల్లో నీటి నిలవలు లేకుండా చూసుకోవాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రియంక సూచించారు. డ్రై డే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో పారిశుద్యం పై ఎర్రగుంట పీహెచ్సీ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట పిహెచ్సి వైద్యాధికారి పాల్గొని ఆశా కార్యకర్తలతో ఇంటింటికి తిరుగుతూ ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిలవలతో దోమల వృద్ధి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇంట్లో ఉండే పాత కూలర్లు, నీటి తొట్టెలను గమనించి వాటిలో ఉన్న దోమల నివారణ చర్యలు చేపట్టాలని, మూడు రోజులకు ఒకసారి నీటితొట్టిని శుభ్రం చేయాలన్నారు. అనంతరం ఉప ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లానన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ప్రకాష్ రావు ఎమ్ఎల్హెచ్ సోనియా, ఆరోగ్య కార్యకర్త దుర్గాభవాని, ఆశా కార్యకర్త నాగమణి, పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

## -సిఐటియు జిల్లా నాయకులు బాలనార్సారెడ్డి డిమాండ్...

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-



భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్ వర్కర్స్ పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బాల నర్సారెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కమిటీ భద్రాచల ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంట్ ముదిగొండ రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బాల నర్సారెడ్డి, పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు మాట్లాడారు. గత మూడు నెలలుగా కార్మికులకు వేతనాలు లేక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి వేతనాలను వెంటనే విడుదల చేయాలని లేనియెడల భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేసారు. కావున తక్షణమే పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, కాంట్రాక్ట్ కార్మికుల సంఘం నాయకులు ఉబ్బా రమా, ప్రమీల, రమణ, రమేష్, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మండల పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

## - ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత

అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)-



మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల పలు సమస్యలపై ఎంపీడీవో ముత్యాలరావుకి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు సమస్యలు తెలియజేస్తూగ్రామ పంచాయతీలకు సంబంధించి పెండింగ్ చెక్కులను క్లియర్ చేయాలని, 18వ నెల నుండి ఇప్పటివరకు పంచాయతీలకు ఎలాంటి నిధులు ఇవ్వక పోవడం దానితో సెక్రెటరీలు ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నామన్నారు. ఇకపై ఎలాంటి ఆర్థికపరమైన విధులను నిర్వహించలేమన్నారు. గ్రామపంచాయతీ నిర్వహణలో భాగంగా ట్రాక్టర్ డీజిల్ తాగునీటి నిర్వహణ వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ ఖర్చులకు ప్రతినెల గ్రామపంచాయతీలకు నిధులను విడుదల ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు తౌసిక్, మధు, మల్లేశం, రమేష్, దినేష్, అనూష, శాంతి సావల్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి




**బూర్గంపాడు, సూర్య( మేజర్ జ్యూస్)-** తల్లిదండ్రులు బడి ఈడు, బడి మానివేసిన పిల్లలను తిరిగి గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లోనే చేర్పించి పిల్లల యొక్క ఉజ్వల భవిష్యత్తును కాపాడే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ పి ఎమ్ ఆర్ సి విభాగం ఎ సి ఎం ఓ రమేష్ అన్నారు. మంగళవారం బూర్గంపాడు మండలం, గొమ్మూరు గ్రామంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి పిల్లల తల్లిదండ్రులను గ్రామస్తులను కలిసి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పాఠశాలలలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల యొక్క తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు దృష్టి మరలచకుండా పిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే తప్పనిసరిగా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో చేర్పించాలని, గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలల్లో చేర్పించే చిన్నారులకు ఉచితంగా వసతి సౌకర్యం, సమయానికి భోజనం, స్కూల్ యూనిఫామ్ లు, బూట్లు, నోట్ బుక్స్ అందించి నిష్ణాతులైన ఉపాధ్యాయులతో చక్కటి విద్యా బోధనతోపాటు మంచి క్రమశిక్షణతో పాటు పెద్దలపట్ల తల్లిదండ్రుల పట్ల పిల్లలు ఏ విధంగా మెలగాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే నేర్పించి పిల్లల భవిష్యత్తు బంగారు బాటలో నడిచే విధంగా కృషి చేయడం జరుగుతుందని, అందుకు తల్లిదండ్రులు తప్పనిసరిగా గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలల్లోనే తప్పనిసరిగా మీ పిల్లలను చేర్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, వార్డర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలి : ఆర్. మధుసూదన్ రెడ్డి



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్) -** మండలం పరిధిలో టీ కొత్తగూడెం గ్రామపంచాయతీ, ఉమేష్ చంద్ర నగర్ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ప్రజాపంథా ప్రతినిధి బృందం ఉమేష్ చంద్ర నగర్ గ్రామాన్ని సందర్శించి, సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉమేష్ చంద్ర నగర్ గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేక ఆపద సమయంలో ప్రయాణాలు కొనసాగించాలంటే వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని, అనేక సందర్భాలలో ఈ గ్రామానికి చెందిన ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు హాస్పిటల్ కి వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడ్డామని, ఇటీవల గర్భిణీ స్త్రీ ని హాస్పిటల్ కి తీసుకువెళ్లాలంటే రహదారి లేక, వాహనాలు వచ్చే పరిస్థితి లేక మంచానికి జట్టి కట్టి రెడ్డిగూడెం వరకు మనుషులతో మోసుకెళ్లి అక్కడి నుండి వాహనంలో హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరిగిందని, రహదారి సౌకర్యం లేక ఆ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా మౌలిక సదుపాయాలు కరెంటు, విద్య, వైద్యం, త్రాగునీరు, సౌకర్యం లేక ఏజెన్సీ గ్రామాల్లో గిరిజనులు అనేక సమస్యలతో కొట్టు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. ఐటీడీఏ అధికారులు స్పందించి వారికి రహదారి సౌకర్యం మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన కోరారు.

# తెలుగు రాష్ట్రాల డాన్స్ పోటీల కరపత్రాల ఆవిష్కరణ






ముఖ్య అతిధిగా ఢీ విన్నర్ జాను లిరి హాజరు

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** డాన్స్ మాస్టర్లు బాల, సాయిల జ్ఞాపకార్థం వెంకట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 14న జెకె కాలనీలోని సిఈఆర్ క్లబ్ లో జరగనున్న 2 తెలుగు రాష్ట్రాల డాన్స్ పోటీల కరపత్రాలను మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి ఎన్. చంద్రభాను చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, డిఎస్పి లు మాట్లాడుతూ తన తోటి డాన్స్ మాస్టర్ల జ్ఞాపకార్థం డాన్స్ మాస్టర్లు కడారి వెంకటేష్, అరుణ్ కుమార్ లు 2 తెలుగు రాష్ట్రాల డాన్స్ పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. ప్రస్తుత సమాజంలో యువత వారి సొంత తెలివితేటలతో ఎదగాలని కోరారు. యువత చెడు వ్యాసనాలకు బానిక కాకుండా సన్మార్గంలో నడవాలని సూచించారు. యువత గంజాయి, మాదాక ద్రవ్వాలకు అలవాటు పడి జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని కోరారు. కాగా ఈ డాన్స్ పోటీలకు ఢీ విన్నర్ జాను లిరి ముఖ్య అతిధిగా వస్తుందని నిర్వాహకులు కడారి వెంకటేష్, అరుణ్ కుమార్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ. డానియల్, యువజన కాంగ్రెస్ నాయకుడు ఈసం. లక్ష్మణ్, డాన్స్ మాస్టర్లు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ పిపి



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) -** ఇల్లందు ఏరియాలో సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు, జి.యం (క్వాలిటీ) కనకయ్య మంగళవారం ఇల్లందు ఏరియా లోని జెకె-5 ఓసీ, నూతన జే.కే కోల్ మైన్ ప్రాజెక్ట్ కు సంబంధించిన స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు తొలుత జే కె ఓసీ పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుతున్న రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను ఎస్ఓటు జి.యం. రామస్వామి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, అలాగే బొగ్గు నాణ్యత సామర్ధ్యం పెంచే జి.13 బొగ్గు ఉత్పతి ఐయే లాగా చూడాలని అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు, రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలన్నారు. తరువాత నూతన జే కే కోల్ మైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన స్థలాలను పరిశీలించి రివ్యూ చేపట్టారు. నూతన ఓ.సి కి సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి బొగ్గు రవాణా జరిగేటట్లు చూడాలని ఎస్ ఓ టు జి.యం కు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో జే.కే కోల్ మైన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.కృష్ణ మోహన్ రావు, కోయగూడెం పి.ఓ గోవింద రావు, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు మధ్యలో మట్టి కుప్పలు రాళ్లు



రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిన సెంట్రల్ లైటింగ్ పనులు..

పట్టించుకోని అధికారులు.

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )-** దమ్మపేట నుండి మందలపల్లి వరకు జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులు ప్రమాదాలకు నిలయంగా మారి రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటంతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. నడిరోడ్డుపై ఇసుక, మట్టి, కంకర, పోసి ఉండటంతో రాత్రి సమయంలో వాహన దారులకు నడిరోడ్డుపై పోసి ఉన్న కంకర కుప్పలు లను వాహనాలకు అడ్డుగా ఉండటంతో ఇప్పటికే పలు ప్రమాదాలు సంభవించాయి. స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పలుమార్లు సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించినప్పటికీ గుత్తేదారులు అధికారులు కుమ్మక్కై ఎమ్మెల్యే జారె ఆదేశాలు బేఖాతరు చేస్తూ విచ్చలవిడిగా మెటీరియల్ ను రోడ్డుపై ఇష్టానుసారంగా అడ్డంగా పోసి ఉంచడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిన సెంట్రల్ లైటింగ్ పనులపై సంబంధిత అధికారులు దృష్టి సారించి ప్రమాదాల సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రజల కోరుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే మృత్యుతాండవం తప్పదని ప్రజల ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు పట్టించుకోని గుత్తేదారులకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని కోరుతున్నారు.

# మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్, యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**పినపాక,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మండల ఎ ౕ రి ది , లో పాండురంగాపురం, వెంకట్రావు పేట, చింతల బ యి ౕ ్యా ం ౕ ం , మద్దెలగూడెం, చిన్న రాజుపేట ,సింగిరెడ్డిపల్లి , మల్లారం అమరవరం గ్రామ యూత్, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో తల సేమియా సికిల్ సెల్ అనీమియా తో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్ కొప్పుల మురళి మాట్లాడుతూ మన ఏజెన్సీ ప్రాంతంలో చాలామంది తల సేమియా సికిల్ సెల్ అనీమియా వ్యాధితో తో బాధపడుతున్న చిన్నారులకు సరైన సమయంలో రక్తం దొరకక ఇబ్బంది పడుతుండటంతో చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మను ప్రసాదించడం ఒక్క రక్తదానంతోనే సాధ్యమన్నారు. ఈ రక్తదాన శిబిరంలో 40 మంది రక్తదానం చేశారని తెలిపారు. తల సేమియా , సికిల్ సెల్ అనీమియా తో బాధపడుతున్న చిరునరులు 15 రోజులకు ఒకసారి నెలకు ఒకసారి రక్తం ఎక్కించుకోవాల్సిన పరిస్థితి ఉందని ఉన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చిన్నారులను ఆదుకోవాలని కోరారు. అడగగానే స్పందించి రక్తదానం చేసిన రక్తదాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించి అనంతరం రక్తదాతలకు ప్రశంస పత్రాన్ని షీల్డ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ ఆదినారాయణ, లక్ష్మణ్ శ్రీకాంత్ సంతోష్ కిషోర్ రమేష్ మహేష్ అనిల్ రామకృష్ణ ప్రమోద్ నాగరాజు జంపయ్య సాయి రాజు సాయిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం భవిష్యత్తు కార్యాచరణపై సమావేశం



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** మణుగూరు పట్టణ కేంద్రంలో భద్రాచల పట్టణం బీసీ సంఘం అధ్యక్షులు బొలిశెట్టి రంగారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు, హాజరై పలు అంశాలపై చర్చించారు. అదేవిధంగా త్వరలో ఉమ్మడి ఖమ్మం జిల్లా బిసి సంఘం ముఖ్య నాయకులు, సమావేశం ఏర్పాటు చేసి మరికొన్ని విషయాలను ప్రస్తావిస్తారని ఆయన తెలియజేశారు. సమావేశాల్లో స్థానిక బీసీ సంఘం నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

# కేజీబీవీ వంట సిబ్బందికి ఓరియంటెడ్ శిక్షణ తరగతులు

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందివ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం


### పాల్గొన్న సెక్టోరియల్ అధికారి సైదులు





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం వంట సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించారు. కేజీబీవీ లో విద్యను అభ్యసించే విద్యార్థునులకు శుచికరమైన,నాణ్యమైన ఆహార పదార్థాలను అందించేందుకు 14 సెంటర్ల కేజీబీవీ వంట సిబ్బందికి ఓరియంటెడ్ శిక్షణ తరగతులు నిర్వహించారు.రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన ఇద్దరు మహిళ సిబ్బంది పోషక పదార్థాలను వండిన ఆహార పదార్థాలను ప్రవేశపెట్టారు.సెక్టోరియల్ అధికారి సైదులు మాట్లాడుతూ కేజీబీవీలో చదువుతున్న బాలికలకు పోషకాలతో కూడిన రుచికరమైన ఆహార పదార్థాలను అందివ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.వంట సిబ్బంది డెమో ద్వారా చూపిన విధంగా ఆహార పదార్థాలను విద్యార్థుల కొరకు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగరాజశేఖర్, సతీష్, కేజీబీవీ సిబ్బంది రజిత,నాగజ్యోతి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలంలోని 44మంది లబ్దిదారులకు రూ 12,56,000ల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య లబ్దిదారులకు టేకులపల్లి లో మంగళవారం పంపిణీ చేశారు. గ్రామాలలో అనారోగ్యంతో బాధపడుతూ వైద్యశాలలో చికిత్స పొందిన పేదలకు ప్రభుత్వం చేయూతగా సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవానాయక్ . నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, మండల నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, పోశాలు, భద్రు, సర్దార్, మధురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందచేయ్యాలి






**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్..**

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ )** ఆశ్రమ పాఠశాలలో విద్యా అభ్యచించుచున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వము ప్రవేశపెట్టిన నూతన మెనూ ప్రకారమే నాణ్యమైన ఆహారమును అందించి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆశ్రమ స్కూల్స్, ప్రిన్సిపాల్, వసతి గృహాలహెడ్మాస్టర్ల కు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి,రాహులు సూచించారు.భద్రాద్రి జిల్లా పరిధిలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలు,వసతి గృహాలు, పోస్ట్ మెట్రిక్ హాస్టల లో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు చదువుతో పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త మెనూ ప్రకారము నాణ్యమైన భోజనంతో అన్ని వసతుల ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. మంగళవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో 50 ఆశ్రమ పాఠశాలలు,14 వసతి గృహాలు, 22 పిఎంహెచ్ హాస్టల్స్‌కు తాజా కూరగాయలు, ఇతర రకాల పండ్లు, స్కిన్లెస్ చికెన్, కోడిగుడ్లు సరఫరా చేయుటకు కమిటీ సభ్యులు, సరకులు సరఫరా చేసే ఏజెన్సీ దారుల సమక్షంలో టెండర్ బాక్స్ తెరిచి టెండర్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలకు, వసతి గృహాలకు, పి ఎం హెచ్ హాస్టల్స్ కు తాజా కూరగాయలు, ఇతర రకాల పండ్లు, కోడిగుడ్లు, స్కిన్లెస్ చికెన్ సరఫరా చేయడానికి జిల్లాలోని ఏజెన్సీదారులు దాదాపు 40 మంది టెండర్లు దాఖలు చేశారని, టెండర్లలో చూపిన రేట్లు కాక అతి తక్కువ ధర కోడ్ చేసిన ఏజెన్సీలకు కూరగాయలు, స్కిన్ లెస్ చికెన్, ఇతర రకాల పండ్లు, కోడిగుడ్లు సరఫరా చేయడానికి కమిటీ సభ్యుల సమక్షంలో ఆమోదించిన అనంతరం టెండర్దారులకు పలు సూచనలు ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ ప్రకారం తాజాగా ఉన్న కూరగాయలు, ఇతర రకాల పండ్లు, స్కిన్లెస్ చికెన్, కోడిగుడ్లు ఒకేసారి కాకుండా వారానికి మూడుసార్లు సరఫరా చేయాలని, వారానికి ఐదు రోజులు అరటి పండ్లు, రెండు రోజులు ఇతర రకాల పండ్లు తప్పనిసరిగా సరఫరా చేయాలని ఆయన సూచించారు.ఈ ఏడాది ప్రతి ఇన్స్టిట్యూషన్ కు మినిస్టర్లు కాని, శాసనసభ్యులు కానీ, ఇతర ప్రముఖులు ఇన్స్టిట్యూషన్లో తనిఖీకి వెళ్ళినప్పుడు హెచ్ఎం ల, వార్డెన్ల, విద్యార్థిని విద్యార్థుల నుండి గాని నాసిరకమైన సరుకులు సరఫరా అయినట్లు ఫిర్యాదు చేసినట్లు మా దృష్టికి వస్తే శాఖా పరమైన చర్యలతో పాటు మూడు సంవత్సరాలపాటు ట్రైబల్ ఇన్స్టిట్యూషన్లలో ఎక్కడ టెండర్లు వేయకుండా బ్లాక్ చేయించడం జరుగుతుందని, తనిఖీకి వెళ్ళినప్పుడు తాజా సరుకులు కాకుండా నాసిరకంగా ఉంటే వెంటనే సంబంధిత ఏజెన్సీ దారులకు అక్కడి కక్కడే బ్లాక్ చేయడం జరుగుతుందని పి ఓ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏసిఎం ఓ రమేష్, భద్రాచలం ఏటిడిఓ అశోక్ కుమార్, ఇల్లందు ఏటిడిఓ రాధమ్మ,హెచ్ఎంలు నరసింహారావు, సావిత్రి, వార్డెన్లు లక్ష్మి, నాగరాజు,సిబ్బంది నారాయణ,రంగయ్య, ప్రసాద్, శ్రీధర్, శ్రీనివాసరావు, సాయి ప్రణయ్, గోవర్ధన్, వీరభద్రం, పాండు ఏజెన్సీల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పట్టాలు పంపిణీ ఎమ్మెల్యే




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మండల వ్యాప్తంగా ఎంపికైన 836 మంది లబ్దిదారులకు మండల కేంద్రమైన టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం. కనకయ్య పట్టాలు (ప్రొసీడింగ్స్) మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపికైన ప్రతీ ఒక్క లబ్దిదారుడు ప్రభుత్వం ఇచ్చిన ,నమూనా ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని, ఇండ్లు లేని నిరుపేదలకు, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రజలకు, విడతల వారీగా అర్హులైన ప్రతీ ఒక్కరికి, ఇల్లు అందేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ముందడుగు వేస్తున్నారని అన్నారు. మొదటి విడతలో ఎంపిక కానివారు, ఎవరూ నిరాశ చెందవద్దని, అర్హులైన ప్రతీ ఒక్కరికి, విడతల వారీగా ఇండ్లు మంజూరు చేయిస్తామని ,వారు హామీ ఇవ్వటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రూ 500 లకే వంట గ్యాస్, ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారెంటీ లతో తోపాటు అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ లంకపల్లి. వీరభద్రం , ఇంచార్జ్ ఎంపీడీవో గాంధీ , హౌసింగ్ డిఇ, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ , మార్కెట్ చైర్మన్ రాంబాబు , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవా నాయక్ ,నాయకులు ఈది గణేష్, పోశాలు, ఇస్లావత్. రెడ్యానాయక్, భద్రు, శంకర్, ధర్మయ్య, లక్కినేని శ్యామ్,మధురెడ్డి, బానోత్ సరోజినీ,బొడ్డు అశోక్, ఊళ్ళోజి ఉదయ్, భూక్యా సర్దార్, బానోత్ రవి, మూడ్ గణేష్, హనుమంతు, లబ్దిదారులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ వార్డుల విభజన పారదర్శకంగా చేపట్టాలి

**అభ్యంతరాల గడువు తేదీని పొడిగించాలి**

**సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు**

**మున్సిపల్ మేనేజర్ ప్రసాద్ కు సిపిఎం వినతి**



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) -** కొత్తగూడెం కార్పొరేషన్ వార్డుల విభజన ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని, అభ్యంతరాలు తెలపడానికి అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేయాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ వార్డుల అభ్యంతరాలపై మున్సిపల్ మేనేజర్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ వార్డుల విభజన భౌగోళిక హద్దులు గందరగోళంగా ఉన్నాయని ఆరోపించారు. శాస్త్రీయంగా వార్డుల విభజన చేపట్టాలని సూచించారు. హడావుడిగా పేపరు ప్రకటన ఇచ్చి, పూర్తి స్థాయిలో ప్రజలకు సమాచారం ఇవ్వకుండా, రాజకీయ పార్టీలు సంఘాలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండా ఏకపక్షంగా వార్డుల విభజన చేయడం సరైనది కాదని ఆరోపించారు. అభ్యంతరాలు, అభిప్రాయాలు,సూచనలు తెలపడానికి అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వార్డుల విభజన ప్రక్రియ చేపట్టడానికి ఎంపిక చేసుకున్న ప్రాతిపదిక ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. ఒక బస్తీని ఒకే వార్డు పరిధిలో ఉంచడం వలన గందరగోళానికి అవకాశం ఉండదని, అలా కాకుండా బస్తీని రెండు ముక్కలుగా చేసి కనీసం ఓట్లు ఉండాలి అనే ప్రాతిపదికన రెండు వేరువేరు వార్డుల్లో కలపడం వలన ఒకే బస్తి ప్రజలు రెండు వార్డులు పరిధిలోకి రావడం వలన గందరగోళానికి గురవుతున్నారని ఆయన తెలియజేశారు. ఒక బస్తీ ఒకే వార్డు పరిధిలో ఉండటం వలన సమస్యలను త్వరగా గుర్తించి త్వరగా పరిష్కారం చేసే అవకాశం కూడా ఉంటుందని ఆయన సూచించారు. అందుకని ఒక బస్తి పూర్తిగా ఒక వార్డు పరిధిలోనే ఉండే విధంగా అధికారులు విభజన ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ప్రజల సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వార్డుల విభజన ఉండాలని డిమాండ్ చేశారు. హడావుడిగా నోటిఫికేషన్ ఇవ్వడం వలన పూర్తి స్థాయిలో వార్డుల విభజన ప్రక్రియను అధ్యయనం చేసి అభ్యంతరాలు తెలుపు లేకపోతున్నారని అందుకని అభ్యంతరాలు తెలిపే గడువు తేదీని పొడిగించాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ కమిషనర్ గా ఐఏఎస్ స్థాయి అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జునుమాల నగేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు కేసులతో భయపడే ప్రసక్తే లేదు

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్**



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) -** తప్పుడు కేసులతో భయపడే ప్రసక్తి లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పనిగట్టుకొని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతూ ఇబ్బందులకు గురిచేయాలని చూస్తున్నారన్నారు. గత 20 రోజుల క్రిందట దామరతోగు గ్రామానికి చెందిన పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ బుచ్చిరాములపై తప్పుడు కేసు పెట్టి బైండోవర్ చేశారని మంగళవారం గుండాల మండల పార్టీ యువజన విభాగం అధ్యక్షుడైన సయ్యద్ అజ్జు పైతప్పుడు కేసు పెట్టి బైండోవర్ చేశారని అన్నారు. గతంలో తాము 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తపై కేసులు బణాయించలేదని ఆయన అన్నారు. ఇలాంటి సంస్కృతి కొత్తగా తీసుకువచ్చి పార్టీ నాయకులను కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేయాలని చూస్తే ప్రతి ఘటన తప్పదని హెచ్చరించారు. మరో రెండున్నర సంవత్సరాలలో తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంబటే ప్రతి దాన్ని వడ్డీతో సహా తిరిగి చెల్లించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.ఇప్పటికైనా తమ పార్టీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గొగ్గల లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు నిట్ట రాములు, యువజన విభాగం అధ్యక్షులు అజ్జు, పార్టీ నాయకులు గడ్డం వీరన్న, గంగాధరి ప్రమోద్, దుగ్గి జగన్ , సనప రవి,తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టాలి

**అఖిల భారత ఐక్య సంఘం డిమాండ్**

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) -** అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్ ) పాల్వంచ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పాల్వంచ మండల తాసిల్దార్ కి వివిధ డిమాండ్లతో మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐయూకేఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్రంలో ఖరీఫ్ సాగుకు అవసరమైన ఎరువులు విత్తనాలు పురుగుమందులు వ్యవసాయ పరికరాలు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు. పాత రుణాలు మాఫీ చేయాలని రైతు భరోసా కౌలు,పోడు భూములకు , కూడా రైతు భరోసాను అమలు చేయాలని అదేవిధంగా సీజన్ నాటి పెండింగ్ సన్నధాన్యం బొనస్ వెంటనే చెల్లించాలన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కనీసం మద్దతు ధరలు నిర్ణయించాలని ఎం ఎస్ పి చట్టబద్ధత కల్పించాలని సమగ్ర పంటల బీమా వెంటనే అమలు చేయాలన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టాలని రైతులందరికీ సరిపడినన్ని విత్తనాలు ఎరువులు, ఎస్సీ ఎస్టీలకు సబ్సిడీల ద్వారా ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేసారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చిన వెంటనే రైతులందరికీ రూ 2 లక్షల రుణమాఫీ చేస్తానని అధికారులకు వచ్చి ఇప్పటికీ 18 నెలలు కావస్తున్న రైతులకు రుణమాఫీ చేయలేదని వెంటనే రైతులందరికీ రుణమాఫీ చేసి కొత్త




రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేసారు. ఇప్పటివరకు రైతులందరికీ రైతు భరోసా ఇప్పటికి వేయలేదని వెంటనే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని నకిలీ విత్తనాలతో రైతులకు మోసం చేసే కంపెనీలు నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయించే వ్యాపారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు రాయబారం వెంకటేశ్వర్లు, నకిరికంటి నాగేశ్వరరావు, యర్రగొర్ల రామారావు, వేల్పుల రమేష్,

# ఉరివేసుకుని వలసకూలీ మృతి



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్):** మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నీరజ్ రఘు వంశీ(21)అనే వ్యక్తి వ్యవసాయ క్షేత్రంలో ఉన్న ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పన ఘటన జూలూరుపాడు మండలం పడమటి నర్సాపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. జూలూరుపాడు పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వరరావు వివరాలను వెల్లడించారు.నీరజ్ రఘువంశీ అతని భార్య ఆల్ఫా రఘు వంశీ అనే దంపతులు పది రోజుల క్రితం మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండి కూలి పనుల నిమిత్తం పడమటి నర్సాపురం గ్రామానికి చెందిన చలపతిరావు అనే వ్యక్తి పామాయిల్ తోటలో కూలి పనులకు వచ్చారని పేర్కొన్నారు.సోమవారం రాత్రి నీరజ్ అతిగా మద్యం సేవించి ఇంటికి వచ్చాడని,మద్యం ఎందుకు తాగావని భార్య అల్ఫా రఘువంశీ అడగగా భార్యతో గొడవపడ్డాడని,భార్య కోపంతొ ఇంట్లో నుండి బయటకు వెల్లిపోగా మనస్థాపం చెందిన నీరజ్ రఘువంశీ ఇంట్లో ఎవరు లేని సమయంలొ చీరతో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు.మంగళవారం ఉదయం ఇంటికి వచ్చిన ఆల్ఫా రఘువంశి ఫ్యానుకు వేలాడుతున్న నీరజ్ రఘువంశీ ని చూసి చుట్టుపక్కల వారికి తెలియపరిచిందని,స్థానికులు మృతదేహాన్ని కిందికి దింపారని పేర్కొన్నారు.మద్యం మత్తులో మనస్థాపానికి గురై తన భర్త నీరజ్ చీరతో ఫ్యాన్ కు ఉరి వేసుకుని మరణించాడని,అతని మృతిపై ఎలాంటి అనుమానం లేదని మృతుడి భార్య అల్ఫా రఘువంశీ ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వరరావు కేసు నమోదు చేసారు.

# మండలంలో విత్తన దుకాణాలు తనిఖీ

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మండల కేంద్రమైన టేకులపల్లి తో పాటు వివిధ గ్రామాలలో విత్తనదుకాణాలు కొత్తగూడెం టాస్క్ ఫోర్స్, కొత్తగూడెం డివిజనల్ ఎడిఎ.యు. నరసింహారావు మంగళవారం తనిఖీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ తెలిపారు. టేకులపల్లి, కోయ గూడెం గ్రామాల్లోని విత్తన దుకాణాలలోధరల పట్టిక, స్టాక్ రిజిస్టర్, ఇన్వాయిస్, బిల్లు బుక్,కంపెనీ పెర్మిషన్ లెటర్ ను పరిశీలించడం జరిగిందని తెలిపారు. బిల్లు పై కచ్చితంగా రైతు సంతకం, డీలర్ సంతకం ఉండేలా చూసుకోవాలని, రైతులు పంట కాలం ముగిసెంతవరకు బిల్లును భద్రపరుచుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



# ఆదాయ పెంపు మార్గాలను మహిళలు అన్వేషించాలి.....

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-స్త్రీ శక్తి భవనం పెండింగ్ పనులకు 5 లక్షల రూపాయల చెక్ అందజేసిన కలెక్టర్
-చింతకాని మండలం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం - చింతకాని, జూన్ -10:సూర్యమేజిన్ న్యూస్ :** ఆదాయ పెంపు మార్గాలను మహిళలు అన్వేషించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం చింతకాని మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్త్రీ టీ స్టాల్ షాపు ను పరిశీలించి వ్యాపారం ఎలా నడుస్తుంది, ఆర్థికంగా లాభాలు ఉన్నయా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్త్రీ టీ షాప్ దగ్గర కాఫీ త్రాగి డబ్బులను ఫోన్ పే ద్వారా కలెక్టర్ చెల్లించారు.

వ్యాపారం ఎదుగుదలకు వినూత్న పద్ధతులు ఆలోచించుకోవాలని కలెక్టర్ సూచించారు. సిటిజన్ సర్వీసెస్ పై శిక్షణ తీసుకొని షీ రాక్స్ సెంటర్ కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. సీజన్ కు అనుగుణంగా స్నాక్స్ అందుబాటులో పెట్టి విక్రయించాలని అన్నారు. వ్యాపారం విస్తరించేందుకు అవసరమైన సహాయ, సహకారాలు ప్రభుత్వం తరపు నుండి పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు.మహిళా సంఘాల గ్రేడింగ్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యూటీ పార్లర్ ఏర్పాటు చేస్తే ఎలా నడుస్తుందో పరిశీలించాలని అన్నారు. చింతకాని మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనం నిర్మాణ పెండింగ్ పనులకు 5 లక్షలు అవుతుందని కోరగా జిల్లా కలెక్టర్ వెంటనే 5 లక్షల చెక్ ను ఎంపీడీవోకు అందిస్తూ నెల రోజుల లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.చింతకాని స్త్రీ శక్తి భవనంలో ముందస్తుగా కనీస అవసరాలతో భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు రెగ్యులర్ గా సమావేశం అవుతూ చర్చలు జరిపి ఆదాయ సంపాదన మార్గాలు అన్వేషించాలని, మహిళా మార్ట్, షి రాక్స్ సెంటర్, స్త్రీ టీ స్టాల్ మహిళల నుంచి వచ్చిన ఆలోచనల ప్రకారం ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా మార్ట్ లో ఎటువంటి పదార్థాలు విక్రయించాలో జిల్లా మహిళా సమాఖ్యలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మంచి మార్పులు తీసుకుని వచ్చామని, తనకు ఒక సంవత్సరం గడువు ఇచ్చి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం ఎలా అందుతుందని వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ప్రసవాల సమయంలో అనవసరంగా సిజేరియన్ ఆపరేషన్ లు జరుగుతున్నా యని, మహిళా సమాఖ్య సమావేశాల్లో ఇటువంటి అంశాలను చర్చించి సాధారణ ప్రసవాల వల్ల కలిగే లాభాలు వివరించాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ఏక రూప దుస్తుల కుట్టు డబ్బులు చివరి మహిళకు అందించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట చింతకాని మండల తహసీల్దారు అనంతరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్ రావు, ఏపిఎం శ్రీనివాస్ రావు, స్త్రీ టీ షాప్ నిర్వాహకురాలు కె. భవాని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి.....

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -లైసెన్స్ సర్వేయర్ ద్వారా సమస్యల పరిష్కారం వేగవంతం
-చింతకాని మండలం వందనం గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం - చింతకాని, జూన్ -10:సూర్యమేజిన్ న్యూస్ :** నూతన చట్టం భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం చింతకాని మండలం వందనం గ్రామ, గ్రామ పంచాయతీ భవనం ఆవరణలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రెవెన్యూ సదస్సులో నిర్వహిస్తున్న రిజిస్టర్ల ను పరిశీలించి ఎటువంటి భూ సమస్యలు అధికంగా వస్తున్నాయి వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాదా బైనామా కేసులను హై కోర్టు నుంచి అనుమతి రాగానే నిబంధనల ప్రకారం కబ్జాలో ఎవరు ఉన్నారో విచారించి, అర్హుల పేరిట పట్టాలు అందిస్తామని తెలియ జేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆర్.ఎస్.ఆర్. సమస్యలను విస్తీర్ణం ఉంటే సర్వే చేసి పరిష్కరించాల్సి ఉంటుందని, భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సుల్లో అందించే భూ హక్కుల పట్ల ఏదైనా అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ కోర్టుల్లో ఉచితంగా అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని కలెక్టర్ దరఖాస్తుదారులకు తెలిపారు. ప్రతి భూ సమస్యకు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని దరఖాస్తుదారులకు భరోసా కల్పించాలని అన్నారు. అసైన్మెంట్ భూముల కొనుగోలు చేసింది పేదలు ఉంటే పట్టాలు జారీ చేస్తామని, లేని పక్షంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని అన్నారు. ప్రభుత్వం త్వరలో అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి పేదలకు భూముల పంపిణీకి సిద్ధపడుతోందని అన్నారు.భూములకు దారి సమస్య ఉందని ఒక దరఖాస్తుదారుడు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, రెవెన్యూ కోర్టులో ఆర్డర్ పాస్ చేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సర్వే వేగవంతంగా చేసేందుకు ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ అందించి లైసెన్స్ జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు, ప్రస్తుతం సర్వేయ ర్లకు శిక్షణ అందిస్తున్నామని, త్వరలోనే వీరికి లైసెన్సులు అందించి సర్వే చేస్తామని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో ఒక గ్రంథా లయం ఏర్పాటు చేసి అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచుతున్నామని, మండలాల్లో ఏర్పాటు చేసిన తర్వాత పెద్ద గ్రామాల్లో కూడా గ్రంధాలయాలు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

వ్యవసాయ విస్తరణ అధికారులు రెగ్యులర్ గా వచ్చి సలహాలు సూచనలు ఇస్తున్నారా, ఏం పంటలు సాగు చేస్తున్నారు వంటి వివరాలు రైతుల దగ్గర నుంచి కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి వసతులు, నాణ్యమైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, ఒక సంవత్సరం పిల్లలను ప్రభుత్వ బడులకు పంపి, పిల్లలలో వచ్చే మంచి మార్పులను గమనించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట చింతకాని మండల తహసిల్దార్ కే. అనంత రాజు, పంచాయతీ కార్యదర్శి కే. శ్రీనివాస్, రైతులు, గ్రామస్తులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా బేబీ స్వర్ణకుమారి

-కష్టానికి ప్రతిఫలంగా భావిస్తున్న : బేబీ స్వర్ణ కుమారి



**ఖమ్మం రూరల్ సూర్యమేజిన్ న్యూస్ :** కాంగ్రెస్ హైకమాండ్ టిపిసిసి కార్యవర్గ నియామకంలో భాగంగా కాంగ్రెస్ నాయకు రాలు బేబీ స్వర్ణ కుమారికి జనరల్ సెక్రటరీ పదవి వరించింది. దీంతో బేబీ స్వర్ణకుమారి స్పందిస్తూ ఈ పదవి నేను నా కష్టానికి ప్రతిఫలంగా భావిస్తున్నానని నాకు పదవే రావడం కృషి చేసిన జిల్లా, రాష్ట్ర, జాతీయ నాయకులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. బేబీ స్వర్ణకుమారికి పదవి రావడంతో అభిమా నులు సంబరాలు చేసుకున్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. నూతన శక్తిని సేకరించేందుకు, తెల ంగాణ కాంగ్రెస్ కమిటీ టిపిసిసి కి కొత్త కార్యవర్గాన్ని సోమవారం ప్రకటించింది . ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం నుంచి అధికారికంగా ఈ ప్రకటన విలువడింది.ఈ కొత్త కమిటీలో అనుభవజ్ఞులైన నేతలు, యువ నాయకులు, ప్రస్తుత ప్రజాప్రతినిధులకు ప్రత్యేక స్థానం కల్పిం చారు. ఈసారి టిపిసిసి కార్యవర్గంలో మొత్తం 27 మందిని ఉపాధ్య క్షులుగా నియమించారు. ఇందులో ఎంపీ రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,వి. వంశీకృష్ణ, ఎమ్మెల్సీ బాలమురి వెంకట్ తో పాటు సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బసవరాజు సారయ్యకి కూడా కీలక బాధితుల అప్పగించారు. కొత్తగా ఎంపికైన వారిలో రాష్ట్ర రాజకీయాలను బాగా అర్థం చేసుకునే నాయకులు ఉన్నారు. యువతలో ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకులతో పాటు, తరతరాల అనుభవం ఉన్నవారికి పదవులు ఇచ్చారు. ఇది టిపిసిసిని మరింత సమర్థవంతంగా ముందుకు నడిపించేందుకు ఏఐసీసీ వేసిన వ్యూహంగా చెప్పవచ్చు.

**యువ నాయకులకు అధిష్ఠాన నమ్మకం**

ఈ తాజా కమిటీలో యువతకు స్పష్టంగా స్థానం ఇచ్చినట్లు కనిపిస్తుంది.ఇది పార్టీని కొత్త దిశగా నడిపించే ప్రయత్నం గా భావించవచ్చు. సమాజంలోని అన్ని వర్గాల ప్రతినిధులను కలుపుతూ రూపొందించిన ఈ కమిటీ ద్వారా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా బలంగా నిలవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**రాబోయే రోజుల్లో రేస్ ముమ్మరం**

కొత్త కమిటీలోని నియమకాలు రాబోయే పార్లమెంటు ఎన్నికలకు ప్రాధాన్యతను సూచిస్తున్నాయి. టిపిసిసిని బలంగా తయారు చేసి, రాష్ట్రంలో పార్టీని తిరిగే పునజీవింపజేయాలన్న లక్ష్యంతో ఈ కసరత్ జరిగిందని విశ్లేషకులు చెబుతున్నారు.ముఖ్యంగా మునిగిన నౌకను తిరిగి తెల్చేందుకు పార్టీ నాయకత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. ఈ మార్పులు కేవలం పదవులు మార్పు మాత్రమే కాదు. పార్టీని జీవం పోసేలా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తీసుకున్న నిర్ణయాలు అనే విశ్లేషకులు అభిప్రాయం పడుతున్నారు.గ్రౌండ్ లెవెల్ నుంచి పోరాటం చేసే నాయకులకు అవకాశం ఇవ్వడం ద్వారా కార్యకర్తల్లో నూతన ఆత్మవిశ్వాసం ఏర్పడనుంది.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినో త్సవం వేడుకల్లో లో భాగ ంగా మంగళవారం సర్దార్ పటేల్ స్టేడియం ప్రాం గణంలో స్తంభాద్రి సమాజ యోగా సమైక్య ఆధ్వర్యంలో పిరమిడ్స్ స్పిరిచ్ సొసైటీ మూమెంట్ సహకారంతో ధ్యానన కార్యక్రమం ప్రారంభమైంది.ఈ కార్యక్రమం ఈరోజు నుంచి జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు శిక్షణా తరగతులు జరుగుతాయి. ఈ కార్యక్రమం సంబద్ధ సమాజ యోగా సమాఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ, నిర్వాహకులు కాసిన ఆనంద్ ప్రసాద్, నిర్వహణతో పిరమిడ్ సొసైటీ ఖమ్మం పిరమిడ్ మాస్టర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయుష్ మెడికల్ సీనియర్ ఆఫీసర్ కాకుమాను పద్మావతి, కె సిహెచ్ నరసింహారావు , బాబు నాయక్ డి పి ఎం, జిల్లా స్పోర్ట్స్ అధికారి సునీల్ కుమార్ రెడ్డి , యోగ నేచురపతి డాక్టర్ కనకలక్ష్మి, విశిష్ట అతిథి రిటైర్డ్ హైకోర్టు జస్టిస్ బి చంద్రకుమార్ పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడీబాట!

## అంగన్వాడి టీచర్లు అంకితభావంతో పనిచేయాలి, సిడిపిఓ యెన్ దయామణి.

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

ఈరోజు పండితాపురం రైతు వేదికలో కామేపల్లి మండలం అంగన్వాడీ టీచర్లకు ప్రాజెక్ట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్ లో అమ్మ మాట అంగడి బాట ప్రోగ్రామ్ యొక్క దిశ నిర్దేశాలు తెలియజేయడం జరిగింది. పదవ తేదీన తల్లిదండ్రులను పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి ఆహ్వానించి కేంద్రంలో సంవత్సరం మొత్తం సిలబస్ గురించి తల్లిదండ్రులకు వివరించడం జరిగింది 3ం పిల్లలను తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలలో జాయిన్ చేయాలని చెప్పడం జరిగింది. 11వ తేదీన ర్యాలీగా త్రీ ప్లస్ పిల్లలు ఉన్న ఇళ్లకు వెళ్లి మూడు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయాలని చెప్పడం జరిగింది 12వ తేదీన ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పెరటి తోటలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పడం జరిగింది 13వ తేదీన టి హెచ్ ఆర్ మరియు కేంద్రంలో ఉండే భోజనం యొక్క న్యూట్రిషన్ విలువల గురించి మీటింగ్ పెట్టి వివరించి చెప్పమని చెప్పడం జరిగింది 16వ తేదీన అభ్యసన మూలలు ఏర్పాటు చేసుకోవాలి. సెంటర్ అట్రాక్షన్ గా తయారు చేసుకుని పిల్లలకు స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించాలి 17వ తేదీన అంగన్వాడీ కేంద్రంలో పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా మంచి అలవాట్లు ప్రీస్కూల్ విద్య యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేయాలి. ప్రీస్కూల్ పుస్తకాలు మరియు అసెస్మెంట్ కార్డ్స్



ప్రదర్శన చేయాలి తల్లిదండ్రులను గ్రామ పెద్దలను %ప్తస్త్ర% గ్రూపు మహిళలను ఆహ్వానించాలి. పిల్లలకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించాలి అని తెలియజేయడం జరిగింది. గత సంవత్సరం ప్రీస్కూల్ ట్రైనింగ్ లో చెప్పిన విషయాల గురించి పరీక్ష నిర్వహించడం జరిగింది. పాడైపోయిన బిల్డింగులలో అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్న వారు వెంటనే ఖాళీ చేసి వేరే అద్దె ఇల్లు తీసుకోవాలి లేదా అక్కడ పిల్లలకు తల్లులకు టి హెచ్ ఆర్ పంపిణీ చేసి దగ్గరలో ఉన్న అంగన్వాడీ కేంద్రమునకు టీచర్లు వెళ్ళవలసినదిగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు. అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు

# నాయి బ్రాహ్మణులకే వృత్తి హక్కులు కేటాయించి

## -ప్రత్యేక జీవో జారీ చేయాలి

## - మంత్రి పొన్నం ప్రభాకర్ కు నాయి బ్రాహ్మణుల సంఘం వినతి

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

అనాదిగా నాయి బ్రాహ్మణులు(మంగలి) కులవృత్తినే నమ్ముకుని సమాజానికి మేలుకరంగా పనిచేస్తూ కుటుంబ పోషణతో జీవనం కొనసాగిస్తున్నామని, కొన్ని కార్పొరేట్ శక్తులు మా కులవృత్తులను కొల్లగొట్టి మా జీవనోపాధిని దెబ్బతీయాలని చూస్తున్నాయని, నాయి బ్రాహ్మణ కులవృత్తి(మంగలి) నాయి బ్రాహ్మణులకే చెందునట్లుగా ప్రత్యేకమైన జీవో జారీచేసి న్యాయం చేయాలని ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులు (మంగలి) తర తరాలుగా కులవృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు. దేవాలయంలో దేవుడి మేళ్ళొలుపు, సన్నాయి మేళముతో, పెళ్లి శుభకార్యాల్లో మైలపోలు, పుట్టువెంట్రుకలు, కర్మలు, కేశఖండన ఇలా ప్రతి ఒక్కరికి శుద్ధి, శుభ్రతతో హెయిర్ కటింగ్, షేవింగ్స్ తో అందంగా తయారు చేస్తున్నామన్నారు. ఈ జీవన ప్రయాణంలో ఎన్ని కష్టాలు, అవమానాలొచ్చినా అదేవృత్తిని నమ్ముకొని, కొన్ని వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నామన్నారు. పిల్లల చదువులు, కుటుంబ పోషణ కష్టమౌతున్న ఈ తరుణంలో ప్రభుత్వాలు కులవృత్తులు కాపాడుతాం అంటూనే మరో వైపు ఇతర కులస్తులకు మా మంగళ కులవృత్తి ఐనా సెలూన్ షాప్స్ పెట్టుకొనుటకు ట్రేడ్ లైసెన్స్ ఇవ్వడం వలన పెద్ద



షాపులు ఏర్పాటు చేసి మా జీవనోపాధిని కొల్లగొడుతున్నారన్నారు. వెంటనే కార్పొరేట్ షాప్స్ తొలగించి మాకు న్యాయం చేయాలన్నారు. నాయి బ్రాహ్మణులు పెట్టుబడులు పెట్టుకోలేక చాలా దుర్భరమైన జీవితం కొనసాగిస్తున్నారన్నారు. షాపుల కిరాయిలు కట్టుకోలేక, కుటుంబ పోషణ చేయలేక మాకు చావే శరణ్యం అనే స్థితి లో ఉన్నామన్నారు. ప్రభుత్వాలు, అధికారులు, చదువుకున్న విద్యావంతులు, మేధావులు సకల జనులకు మా మంగళ కులవృత్తితో మీకు సేవ చేస్తూ జీవిస్తున్నామని ,మా కులవృత్తిని మాకే చెందే విధంగా పేటెంట్ హక్కు కల్పించి వేల కుటుంబాలను కాపాడాలని కోరారు. నాయి బ్రాహ్మణులు వృత్తి హక్కులు కలిగే విధంగా జీఓ జారీ చేయాలని, కార్పొరేట్ సెలూన్ షాప్స్ తొలగించాలని, షెడ్యూలు కులాల జాబితాలో చేర్చాలని, ఖమ్మంలో నాయి బ్రాహ్మణ ఆత్మ గౌరవ భవనం కొరకు స్థలం కేటాయించాలని నగర అధ్యక్షులు యలమందల జగదీష్ కోరారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ, సభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ(యం) వైరా డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## -సిపిఐ(యం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం

వైరాసూర్యమేజర్ న్యూస్ః

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఐ(యం) వైరా డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జూన్ 13, 14, 15 తేదీల్లో కామేపల్లి మండలం లింగాల క్రాస్ రోడ్ వద్ద ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ యందు జరుగుతాయని సిపిఐ(యం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు



అందరూ హాజరు కావాలని కోరారు. పార్టీ నాయకత్వానికి సైద్ధాంతిక రాజకీయ అవగాహన, ప్రజా సమస్యలపై భవిష్యత్తు పోరాటాలకు నాయకత్వం వహించే విధంగా ఈ రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. శిక్షణ తరగతులు బోధించడానికి పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికైన ప్రతినిధులు అందరూ మూడు రోజులపాటు జరిగే రాజకీయ శిక్షణ తరగతులను పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటుంది

## - ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు

## -నూతన వసతి గృహ సంక్షేమ అధికారులకు యూనియన్ సభ్యత్వం

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



ఇటీవల ఖమ్మం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ శాఖ లలో నూతనంగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియమితులైన 27 మంది వసతి గృహ సంక్షేమ అధికారులకు టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయంలో జిల్లా అధ్య క్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొనిదెన(బుల్లెట్) శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో యూనియన్ సభ్యత్వం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడ ుతూ, నూతనంగా ప్రభుత్వ ఉద్యోగులుగా వచ్చిన అందరికీ టీఎన్జీవోస్ యూనియన్ పక్షాన స్వాగతం తెలుపుతున్నామన్నారు. నూతనంగా ఉద్యోగంలోకి వచ్చిన మీరు యూనియన్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని, టీఎన్జీవోస్ యూనియన్ మీ అందరికీ ఎల్లవేళలా అండగా ఉంటుంది అని అన్నారు. వసతి గృహ సంక్షేమ అధికారులుగా పేద విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడంతో పాటు, విద్యాబుద్ధులు నేర్పటంలో మీరందరూ ముందుండాలని, మంచి ప్రభుత్వ ఉద్యోగులుగా పేరు తెచ్చుకోవాలని చెప్పారు. కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో మీకేమైనా సమస్యలు వస్తే, మీ ఫోరం అధ్యక్ష కార్యదర్శుల ద్వారా మా దృష్టికి తీసుకురండి, మా పరిధిలో ఉండే సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, కోశాధికారి కే.తిరుపతిరావు, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్.విజయ, జి.కరుణాకర్, బాలాజీ, బాలు, పాల్గొన్నారు.

# ఈ నెల 19, 20న మధిర లో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మందడపు రాణి

మధిర,సూర్య మేజర్ న్యూస్.



ఈ నెల 19, 20 తేదీల్లో మధిరలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మందడపు రాణి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన మధిర రిక్రియేషన్ క్లబ్ నందు జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం సమావేశం జరుగుతుందని, ఈ సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ , రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి పాల్గొంటారని తెలియజేశారు. సిపిఐ భారతదేశంలో ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిందని ఇప్పటివరకు దేశంలో ఏ పార్టీ 100 సంవత్సరాల చరిత్ర కలిగి లేదని అన్నారు. ప్రజలలో మమేకమై అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది వీరా కిషోరాలు అమరులై నైజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాలు పేదలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉన్నదని అన్నారు. పేద ,మధ్యతరగతి ప్రజలు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని,భవిష్యత్తు కార్యచరణను రూపొం దించి సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేసేందుకు ఈ జిల్లా మహాసభలు వేదిక కానున్నది అన్నారు. మహాసభల్లో సీపీఐ చేపట్టిన కార్యక్రమాలసమీక్షించుకోవడంతో పాటు భవిష్యత్ పోరాటాల కార్యచరణ ప్రణాళిక రూపకల్పన చేయనున్నట్లు తెలియజేశారు. 14న స్థానిక రిక్రియేషన్ క్లబ్ నందు ఉదయం 10 గంటలకు జరిగే జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం సమావేశానికి పార్టీ శ్రేణులు, అభిమానులు, వామపక్ష కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు. ఈ సమావేశం లో సిపిఐ మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండల్ రావు, జిల్లాసమితి సభ్యులు ఎం ఏ రహీమ్,పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, మడుపల్లి లక్ష్మణ్,చావా మురళి, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# రైతుల చెంతకే రెవిన్యూ వ్యవస్థ

### -భూ సమస్యల శాశ్వత పరిష్కారమే భూభారతి :- ఆర్డీవో ఎల్.రాజేంద్ర గౌడ్,-రెవిన్యూ సదస్సుకు వచ్చిన ప్రతి అర్జీని పరిశీలిస్తాం:-తహసిల్దార్

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

రైతులు ఎదుర్కొంటున్న ఎన్నో దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారమే భూభారతి కార్యక్రమం అని కల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఎల్.రాజేందర్ గౌడ్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సును ఆర్డీవో సందర్శించారు.భూ సమస్యలపై రైతుల నుంచి స్వీకరిస్తున్న దరఖాస్తుల తీరును ఈ సందర్భంగాఆయన పరిశీలించాడు.అనంతరం ఆర్డీవో ఎల్.రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా భూ సమస్యలతో సతమతమవుతున్న రైతాంగానికి శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి లాంటి పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు.ఇకపై భూములు కొన్నా,అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని వెల్లడించారు.తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఏదేని సందర్భంలో తహసీల్దార్ ద్వారా పొంపాటు జరిగితే ఆర్డీఓ నుంచి కలెక్టర్, కలెక్టర్ నుంచి భూ ట్రిబ్యునల్ కు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు.అదే విదంగా ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు.

**ప్రతి అర్జీని పరిశీలిస్తాం:-వి.సురేష్ కుమార్**



భూ సమస్యలపై రెవిన్యూ సదస్సులో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారం చేస్తామని స్థానిక తహసిల్దార్ వి సురేష్ కుమార్ తెలిపారు. మంగళవారం నాటికి మండలంలోని 12 గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించగా వివిధ రకాల భూ సమస్యలపై భూ సమస్యలు పరిష్కరించాలని 1520 అర్జీలు వచ్చాయని తెలిపారు. రైతులకు సంబంధించిన భూ సమస్యలపై అవగాహన కల్పించి దరఖాస్తులు చేయటానికి అవసరమైన సహాయం చేసేందుకు హెల్ప్ డెస్కు ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా భూభారతి రెవెన్యూ సదస్సులు ముగిసిన గ్రామాలలోని రైతులు ఎవరైనా అర్జీలు ఇవ్వాలి అనుకుంటే స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక అధికారితో కౌంటర్ ను ఏర్పాటు చేయడం కూడా జరిగిందని తెలిపారు. భూ సమస్యలపై అర్జీ చేసుకున్న రైతులు తిరిగి రిసిప్ట్ పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ గిర్ధవర్ ల్తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా పెర్వేల్ పార్టీ

### -భావోద్వేగపూరితమైన విద్యార్థులు
### - ప్లెస్మెట్ డ్రైవ్ గా మారిన పెరవెల్ పార్టీ





**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
మండల పరిధిలోని తనికెళ్ళ,అమ్మాపాలెం సమీపంలో గల విజయ ఇంజనీరింగ్ కళాశాల లో పెర్వేల్ పార్టీని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్స్ అవేర్నెస్ ప్రోగ్రాం ని కండక్ట్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టూడెంట్ ట్రై ఫౌండర్ మరియు సీఈఓ శ్రీ చరణ్ లక్కిరాజు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.పోర్బ్స్ 30 అవార్డు గ్రహీత సుమారు 6లక్షల 50వేల మంది విద్యార్థులు ట్రైబ్ అనే కమ్యూనిటీ నీ విజయవంతంగా నడిపిస్తూ ఉద్యోగావకాశాలను ఎంతో మందికి కల్పించారని గుర్తు చేశారు.ఈ అవేర్నెస్ పోగ్రాం విద్యార్థులకు దోహదపడుతుందన్నారు.హైదరాబాదుకు చెందిన పలు కంపెనీలు స్టూడెంట్ ట్రైబ్ ఫౌండర్ ఆర్గనైజేషన్ సీఈవో మోహినిష్ ఎర్ర, మైక్యాంప్ ఇన్వెస్ట్మెంట్ సీఈఓ కవిత పారుపల్లి పాల్గొన్నారు. అవేర్నెస్ ప్రోగ్రాం గురించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు.తెలంగాణ ప్రభుత్వం 2023లోరాష్ట్రీయ ఎంగ్ ఇన్వెస్టర్స్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గ్రహీత మొహినిష ఏర్ర బిగ్ బ్యాంగ్ బూమ్ సెల్యూష్షన్ మరియు వైట్స్ స్పెస్ అల్ప బిగ్ కంపెనీ లకు పెట్టుబడి పెట్టి నడిపిస్తూ ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారు.పెట్టుబడిన పెట్టిన ప్రముఖస్టార్స్ తో ఇంటర్వ్యూ కోసం కొంత మంది విద్యార్థులను షార్ట్ లిస్ట్ చేసారు.విజయ విద్యార్థుల కోసం ఏఐ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టార్ట్స్ లకు దరఖాస్తు చేసుకొనుటకు ఒక వేదికగా నిలిచిందన్నారు. వీఇసి విద్యార్థులందరికీ ప్రోగ్రాం శిక్షణను మెరుగుపరచడానికి ఒక ఎం ఓ యు ద్వారా చరణ్ విసి మార్గదర్శకత్వం వహించబోతుందన్నారు.అనంతరం చరణ్ లక్కిరాజు విద్యార్థులను అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.తను అడిగిన ముఖ్యమైన మూడు ప్రశ్నలకు జవాబు చెప్పిన ముగ్గురు విద్యార్థులకు ఎంపిక చేసి స్పాట్ లో ఇంటర్ షిప్ ఆఫర్ కోసం వారికి అవకాశం కల్పించారు.ఎంపికైన విద్యార్థులను పలువురు అభినందించారు.కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషా కిరణ్ మాట్లాడుతూ కళాశాలలో ప్రత్యేకమైన విద్య బోధన ఉంటుందని తమ కళాశాల నుండి ఎంతో మంది విద్యార్థులు ఉన్నతమైన స్థాయిలోకి వెళ్లారన్నారు. కార్యక్రమానికి ముందుగా విజయ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పారుపల్లిఉషా కిరణ్, వైస్ చైర్మన్ విజయలక్ష్మి చేతుల మీదగా జ్యోతి ప్రజ్వలన చేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చెన్నయ్య వైస్ ప్రిన్సిపాల్ అయోష తరుణం డీన్ డాక్టర్ శ్రీనివాస్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పరిద్ బాబా వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# విధులకు బయలుదేరుతూ..మృత్యు వడికి...

### - స్కూటీ ని ఢీ కొట్టిన లారీ
### -మహిళా పంచాయతీ కార్యదర్శి దుర్మరణం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





గ్రామ పంచాయతి మహిళా కార్యదర్శి రోడ్డు ప్రమాదంలో దుర్మారణం చెందింది. పెనుబల్లి మండలం విఎం బంజర్ గ్రామంలో ఖమ్మం రోడ్డు లోని ప్రాథమిక పాఠశాల ఎదురుగా స్కూటీ ని లారీ ఢీ కొట్టడంతో మహిళ పంచాయితీ కార్యదర్శి భానోతు సోనాలి (33) అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు పెనుబల్లి మండలం రామచంద్ర రావు బంజర్ గ్రామ పంచాయతి కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తుంది. బయ్యాన్నగూడెం సాయినగర్ లో నివాసం ఉంటున్న మృతురాలు సోనాలి శనివారం, ఆదివారం సెలవులు రావడంతో స్వగ్రామం కల్లూరు మండలం లక్ష్మా తండాకి వెల్లింది. సోమవారం ఉదయం విధులులకు హాజరయ్యేందుకు తన స్కూటీపై లక్ష్మా తండా కల్లూరు నుండి రామచంద్రరావు బంజర్ గ్రామానికి బయలుదేరింది. ఈ క్రమంలో విఎం బంజర్ గ్రామంలో ఖమ్మం రోడ్డులోని ప్రాథమిక పాఠశాల వద్దకు చేరుకోగానే పైపులు లోడుతో సత్తుపల్లి వైపు వెళుతున్న భారీ ట్రాలీ లారీ స్కూటీని వెనక భాగంలో ఢీ కొట్టడంతో స్కూటీతో సహా రోడ్డుపై సోనాలి పడిపోయింది. రోడ్డుపై పడిపోయిన సోనాలిపై లారీ దూసుకెళ్లి టైర్లు శరీరంపై ఎక్కడంతో శరీర భాగాలు నుజ్జునుజ్జు అక్కడికక్కడే దుర్మరణం చెందింది. మృతురాలు ప్రమాద సమయంలో హెల్మెంట్ ధరించి ఉంది. లారీ ఢీ కొట్టంటంతో హెల్మంట్ కూడా పగిలిపోయింది. విధులకు హాజరయ్యేందుకు వెళ్తున్న సోనాలి రోడ్ ప్రమాదం లో మృతి చెందటంతో తీవ్ర విషాదం నెలకొంది. విఎం బంజర్ ఎస్సై కి వెంకటేష్ తన సిబ్బందితో ఘటనస్థలికి చేరుకొని ప్రమాద పరిస్థితిని పరిశీలించి లారీ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని లారీని పోలీస్ స్టేషన్ తరలించి విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలు 2019 ఏప్రిల్ నెలలో ఉద్యోగం పొందింది. నాలుగు సంవత్సరాలు జేపీస్ గా తిరుమలయ పాలెం మండలంలో పనిచేసి అనంతరం గ్రేడ్ 4 గా తిరుమల పాలెం మండలం పెనుబల్లి మండలానికి బదిలీ అయ్యారు. 9 నెలలుగా రామచంద్రరావు బంజర్ పంచాయతీ గ్రామ పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తుంది. మృతురాలికి భర్త, రెండు, మూడు సంవత్సరముల ఇద్దరు పిల్లలు ఉన్నారు. పంచాయతీ కార్యదర్శి సోనాలి ప్రమాదంలో మరణించిందన్న వార్తతో మండల అభివృద్ధి కార్యాలయం అధికారులు, సిబ్బంది, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతురాలికి సోమవారం ఉదయం 6 గంటల నుండి పదే పదే ఫోన్లు రావడంతో భర్త పిల్లలను తర్వాత రమ్మని విధులకు హాజరు అవ్వాలని ఒత్తిడితో ఒంటరిగా తన స్కూటీపై ఉదయాన్నే ఇంటి నుండి బయలుదేరిందని విధులకు హాజరయ్యేందుకు బయలుదేరి కానరాని లోకాలకు వెళ్లిపోయిందని కుటుంబ సభ్యులు రోధిస్తూ తెలపడాన్ని చూపురులను కలచివేసింది.

# ఖమ్మం జిల్లాలో మతికేపల్లి మార్కెట్ యార్డు ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

### - మంత్రి తుమ్మల చొరవతో చింతకాని, ముదిగొండ మండలాలతో కలిపి మతికేపల్లి మార్కెట్ యార్డు ఏర్పాటు.

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి చొరవతో మతికేపల్లి మార్కెట్ యార్డును ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఖమ్మం జిల్లాలోని ఖమ్మం మరియు నేలకొండపల్లి మార్కెట్ యార్డుల విభజన ద్వారా చింతకాని మరియు ముదిగొండ మండలాలతో మతికేపల్లి మార్కెట్ యార్డును ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో మార్కెట్ యార్డు సదుపాయం లేనందువలన, మొక్కజొన్న, పత్తి మరియు ఇతర పంటలను రైతులు ప్రైవేట్ దళారులకు అమ్ముకునేవారని కాని ఇప్పుడు మతికేపల్లి మార్కెట్ యార్డును ఏర్పాటు చేయడం ద్వారా రైతులు తమ పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతంలో మార్కెట్ యార్డు ఏర్పాటు చేస్తే ఖమ్మం మరియు నేలకొండపల్లికి పోయే అవసరం తప్పుతుందని, దూరం



తగ్గిపోవడం వలన రైతులు తమ ఉత్పత్తులు అమ్ముకోవడానికి దళారుల వద్దకు వెళ్లడం తగ్గడమే కాకుండా రవాణా ఖర్చులు కూడా తప్పుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదేవిధంగా మార్కెట్ యార్డు లో రైతులకు కావాల్సిన అన్ని మౌళిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఈ మార్కెట్ యార్డు ఏర్పాటు ద్వారా లి మొక్క జొన్న, పత్తి రైతులు గరిష్ట మద్దతు ధర (%మీ్రా%)లికు అమ్ముకునే వీలు కలగడంతో పాటు, రైతులు మంచి ఆదాయం పొందే అవకాశం కలుగుతుందని మంత్రిగారు అభిప్రాయపడ్డారు.

## పాలేరు మిషన్ భగీరథ ఇన్ టెక్ వెల్ ను పరిశీలించిన సెంట్రల్ టీమ్ బృందం

### -నీటి శుద్ధి వివరాలను తెలియజేసిన అధికారులు





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
మండలంలోని పాలేరు, జీళ్ళచెరువు గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ ఇంటికి వెల్, పంపు హౌస్ లను కేంద్ర బృందం మంగళవారం పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలజీవన్ పథకంలో భాగంగా కేంద్రం బృందం ఫైనాన్షియల్ అడ్వైజర్, మినిస్టర్ ఆఫ్ హౌసింగ్ జాయింట్ సెక్రెటరీ సంజిత్ ఆధ్వర్యంలో కొంతమంది కేంద్ర బృందం మూడురోజుల పాటు ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా మొదటి రోజు మంగళవారం మిషన్ భగీరథ పథకాన్ని పరిశీలించేందుకు కూసుమంచి మండలంలో పర్యటించారు. కాగా మొదటిగా పాలేరు గ్రామంలోని మిషన్ భగీరథ ఇంటెక్ వెల్ ను పరిశీలించారు. పాలేరు జలాశయంను, అక్కడ నుంచి సప్లై అవుతున్న నీటి లభ్యత వివరాలను ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ ని అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఇన్ టెక్ వెల్ వివరాలను కేంద్ర బృందానికి వివరించారు. అనంతరం జీళ్ళచెరువు గ్రామంలో ఉన్న పంప్ హౌస్ లను కేంద్ర బృందం పరిశీలించారు. పంప్ హైస్ లో నీటి శుద్ధి, వాటర్ సప్లై, ప్రజలకు అందే తాగునీటి వివరాలను కేంద్ర బృందానికి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ అధికారి సన్యాసయ్య, మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
మండలవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు ముమ్మరంగా కొనసాగుతున్నామని మండల తహసీల్దార్ రవికుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని నేలపట్ల గ్రామంలో నిర్వహించిన సదస్సులో ఆయన సిబ్బందితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా రెండు టీంలుగా ఏర్పడి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తహసీల్దార్, ఇతర ఆఫీస్ సిబ్బంది కొంతమందితో ఒక టీం, డిప్యూటీ తహసీల్దార్, సిబ్బందితో రెండవ టీంగా ఏర్పడి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేలపట్లలో టీం 1 నిర్వహించిన కార్యక్రమంలో గ్రామస్తులనుంచి 89 దరఖాస్తులు అందినట్లు తహసీల్దార్ తెలిపారు. మల్లాయిగూడె గ్రామంలో టీ 2 నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 179 మంది రైతులు తమ భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించినట్లు తెలిపారు. ఈ దరఖాస్తులన్నింటినీ సదస్సుల అనంతరం క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ, ఆర్ఐలు జ్యోతి, రాము, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, వీఆర్ఏలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన బీసీ నేతలు



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**
పిసిసి అధ్యాక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను మంగళవారం జిల్లా బీసీ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. ఈ కార్యక్రమంలో 21వ డివిజన్ మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, మొగిలి రమణ, పాలకుర్తి కృష్ణ, పుట్టబంతి యెల్లయ్య, వంగ సతీష్, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## 3 టౌన్ లో యదేచ్ఛగా సన్న బియ్యం మాఫియా



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
యదేచ్ఛగా సాగుతున్న సన్న బియ్యం దందా ను అరికట్టాలి 3 టౌన్ ప్రాంతంలో పుష్ప -1 , పుష్ప-2 , దొరికితే చూద్దాం , మేనేజ్ చేద్దాం డబ్బుతో అని పేద ,మధ్యతరగతి ప్రజల అవసరాలని మొన్నటి వరకు ఆసరాగా తీసుకొని వందల కోట్లు దండుకున్నారు , ఇప్పుడు సన్నబియ్యం ను రేషన్ షాప్ ల నుండి యథేచ్ఛగా రాత్రి కి రాత్రి తరలించడానికి వింటే డబ్బులు, లేకపోతే కత్తులు గంజాయి తీసుకునే కుర్రాళ్లని పనిలో పెట్టుకుని 32, 34,30 డివిజన్లలో విచ్చల విడిగా బొలెరో వాహనాలలో తరలించి ,యానం, కాకినాడ పోర్ట్ కు లేదా పరిసర ప్రాంతాల్లో బియ్యం మిల్లుల కు తరలిస్తున్నారు శ్రీనివాస నగర్ , పంపింగ్ వెల్ రోడ్ లల్లో ఉన్న బ్రోకర్లు రేషన్ షాప్ ల ను అడ్డాలుగా చేసుకుని దోపిడీ చేస్తున్నారు ఎన్ని కేసులు అయినా వాహనాలు సీజ్ చేసిన ప్రభుత్వం వారిని ఏమీ చేయలేదని ప్రజలు కార్మిక నాయకుల వద్ద వాపోతున్నారు ప్రజల కు అందాల్సిన సన్నబియ్యం ని పక్కదోవ పట్టిస్తున్న ఈ ముఠా పై ఎంక్వైరీ వేయించాలని వారి మీద ఇప్పటికే ఉన్న కేసుల ప్రకారం పిడి యాక్ట్ పెట్టాలనీ ఐ ఎన్ టి యు సి కార్మిక విభాగం తరపున
ఈ విషయాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి , కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వీరి ఆటకట్టించాలని డిమాండ్ చేస్తూ మెమోరాండం అందిస్తామని పాత్రికేయులకు తెలియచేసారు కాంగ్రెస్ ప్రభుత్వంలో తుమ్మల పరిపాలనలో పేదల కడుపుకొట్టే బియ్యం మాఫియా బ్రోకర్లకి తగిన శాస్తి చేస్తారని ఆశిస్తున్నాం.

## సృజనాత్మకత తప్పనిసరి..

### -ఖమ్మం ఎస్. ఎఫ్. ఎస్. స్కూల్లో వృతి నైపుణ్య శిక్షణా తరగతుల నిర్వహణకు అపూర్వ స్పందన..

### -ఎస్. ఎఫ్. ఎస్. స్కూల్లో ఉపాధ్యాయులకు స్కిల్స్ డెవలప్మెంట్, మోటివేషనల్ సెమినార్..

### -మోటివేషనల్ స్పీకర్. మారోజు. రమేష్, ఎం.డి. ఆషా, ( ఇంటర్నేషనల్ యోగ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్ & సైకాలజిస్ట్), కృష్ణ జ్యోతి ( మోటివేషనల్ స్పీకర్, టీచర్ ట్రైనర్ & సైకాలజిస్ట్)




**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**
వృత్తి నైపుణ్యతలో విద్యలో సిలబస్ బోధించే ఉపాధ్యాయులకు, విద్యనభ్యసించే విద్యార్థులకు సృజనాత్మకత ఎంతో అవసరమని మోటివేషనల్ స్పీకర్. మారోజు. రమేష్, ఎం. డి. ఆషా, ( ఇంటర్నేషనల్ యోగ ట్రైనర్, మోటివేషనల్ స్పీకర్ %డ% సైకాలజిస్ట్), కృష్ణ జ్యోతి ( మోటివేషనల్ స్పీకర్, టీచర్ ట్రైనర్ %డ% సైకాలజిస్ట్) లు అన్నారు.. ఖమ్మం జిల్లా కేంద్రంలోని బల్లేపల్లి ప్రాంతంలో గల ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో ఈ నెల 9వ తేదీన ప్రారంభమై ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు వృత్తి నైపుణ్యతను పెంపొందించుటకు, విద్యార్థులను అన్నివిధాలా ప్రోత్సహించుకునేందుకు మోటివేషనల్ క్లాస్ లో వారు పాల్గొని మాట్లాడారు.ఎస్. ఎఫ్. ఎస్. ఉపాధ్యాయ బృందానికి వివిధ అంశాలలో నైపుణ్యాత అంశాలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రమేష్ మాట్లాడుతూ.. విద్య యొక్క ప్రాధాన్యత ను వివరిస్తూ విద్యార్థులకు ఎలాంటి విద్యను అందిస్తే వారు భవిష్యత్ లో ఉన్నతమైన స్థానాలను అధిరోహించగలరో ఉపాధ్యాయ బృందానికి వారు వివరించారు. ప్రస్తుత యాంత్రిక యుగంలో సులువైన మార్గ%శీ%లో బోధించాలి..ఐఐటి మద్రాస్ కు చెందిన స్పెక్ట్రోఫీ సంస్థ సి. ఎ. ఓ. డాక్టర్. కృష్ణయ్య...ముగిసిన శిక్షణా తరగతులు...ప్రస్తుత యాంత్రిక యుగంలో విద్యార్థులకు సులువైన మార్గంలో పాఠ్యాంశాలను బోధిస్తూ.. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ వృత్తి నైపుణ్యత విద్యను సులువైన మార్గంలో అందించినప్పుడే విద్యార్థులకు వృత్తి విద్య బోధిస్తుందని ఐఐటి మద్రాస్ కు చెందిన స్పెక్ట్రోఫీ సంస్థ సి. ఎ. ఓ. డాక్టర్. కృష్ణయ్య అన్నారు..ఐఐటి విభాగంలో ఉపాధ్యాయ బృందానికి శిక్షణా తరగతులు నిర్వహించి మాట్లాడారు.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఐఐటి విద్యబోధనలో ఏ విధంగా ప్రణాళికను రూపొందించాలో, భవిష్యత్తులో సవాళ్లను విద్యార్థులు ఎలా ఎదుర్కోవాలో పూర్తి స్థాయి శిక్షణ తరగతులను అందించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల కరెస్పాండంట్ %డ% ప్రిన్సిపాల్ రెవరెండ్. ఫాదర్. రాజారెడ్డి అధ్యక్షత వహించారు.

## టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన లింగాల రవికుమార్



**ఖమ్మం టౌను సూర్య న్యూస్**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో మాల మాదిగలకు మరోసారి మంత్రివర్గంలో స్థానం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు మరియు మంత్రి వర్గానికి లింగాల రవికుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## దుబ్బాక మండల అధ్యక్షుడికి ఘన సన్మానం



**సూర్య మేజర్ న్యూస్**
దుబ్బాక మండల శ్రీ కొరివి కృష్ణ ముదిరాజ్ సేవా సమితి అధ్యక్షుడు అయినా లోకేష్ ముదిరాజు ని లింగన్నపేట్ ముదిరాజ్ సంఘం ఘనంగా సన్మానించడం జరిగింది లింగన్నపేట గ్రామంలో ముదిరాజ్ సంఘం ఫంక్షన్ హాల్ మరియు ముదిరాజ్ జెండా ఆవిష్కరణ మరియు కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు పిట్ల నాగేష్ మరియు ఉపాధ్యక్షులు తోడేటి సత్యం విగ్రహా దాత ఆగం పాండు పాల్గొని ముదిరాజ్ సంఘం ఫంక్షనల్ మరియు శ్రీ కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహం ఘనంగా ఆవిష్కరణ చేయడం జరిగింది